# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం, 5 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 61, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## బెంగాల్‌లో ఏకపక్షంగా దీదీ హవా

తృణమూల్ కాంగ్రెస్‌కు అడ్డుకట్ట వేయలేని బిజెపి



02

## దేవగౌడ మనవడు... రేవణ్ణ ఘోర పరాజయం

పోలీసుల అదుపులో ఉన్న సెక్స్ స్కాండల్ నిందితుడైన రేవణ్ణ



బెంగళూరు జూన్ 4(నిఘా న్యూస్): సెక్స్ స్కాండల్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, జేడీఎస్ సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ తన సొంత నియోజకవర్గం మిగతా2లో..



# అహంకారాన్ని... సహించని భారతం

## జగన్ నియంతృత్వానికి గుణపాఠం

టిడిపి కూటమికి అధికారం కట్టబెట్టిన ప్రజలు

వైకాపాకు పత్రిపక్ష హెూదా కట్టబెట్టని ఓటర్లు

జగన్ తప్ప ఓటమి పాలైన మంత్రులు

రాయలసీమలోనూ సత్తా చాటిన టిడిపి

21 స్థానాల్లో పోటీ చేసి గెలిచిన జనసేన

9న ప్రమాణానికి చంద్రబాబు ఏర్పాట్లు



అమరావతి జూన్ 4(నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు విస్పష్టమైన తీర్పును ప్రకటించారు. విపక్ష టిడిపికి సంపూర్ణ మెజార్టీ సాధించింది. దీంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టిడిపి రంగం సిద్ధం చేసుకుంటోంది. ఇకపోతే మిగతా2లో..

## ఎపిలో ఎక్కడా ఖాతా తెరవని కాంగ్రెస్

కడపలో ఓటమిపాలైన షర్మిల



కడప జూన్ 4(నిఘా న్యూస్): వైఎస్ షర్మిల రాజకీయంగా ఓటమి చెందారు. కాంగ్రెస్ ద్వారా రాజకీయ జీవితం మిగతా2లో..

డబ్బులు ఇస్తే ప్రజలు బానిసలు అవుతారనుకున్న జగన్

అన్ని తానే నడిపించిన జగన్‌కు వాతలు పెట్టిన ఓటర్లు

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైనా తగ్గని బిఆర్ఎస్ అహంకారం

అదే దూకుడుతో వ్యవహరించిన కేసీఆర్ కుటుంబం

దేవుడే తనను పంపించాడు అన్న మోడీ

తన నిర్ణయాలన్నీ దైవ సంకల్పమే అని ప్రకటన



## బిజెపికి కళ్లెం వేసిన ఓటర్లు

మూడోసారి అధికారం కమలదళానిదే

300 మార్క్ దాటని బిజెపి ఆధిక్యం

నినాదంగానే మిగిలిన అబ్ కిబార్ చార్ సౌ కి పార్

న్యూఢిల్లీ జూన్ 4(నిఘా న్యూస్): సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ఎన్డీయే.. 300 మార్క్ సీట్లలో మిగతా2లో..



## బిఆర్ఎస్‌ను... చావు దెబ్బ కొట్టిన ఓటర్లు

లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఘోర పరాజయం

తెలంగాణలో చెరో సగం ఎంపీ సీట్లను పంచుకున్న కాంగ్రెస్ బిజెపి

14 సీట్లు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం

సొంత జిల్లాలో సిఎం రేవంత్‌కు ఝలక్

గెలుపు ఖాయం చేసుకున్న డికె అరుణ



02



## దేశ ప్రజలు... మోడీని ఓడించారు

నైతికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది

ప్రజలు ఎవరికీ స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు

మేము మోడీతో పాటు వ్యవస్థలతోనూ పోరాడాం

కాంగ్రెస్ నేత రాహుల్ వ్యాఖ్య

న్యూఢిల్లీ జూన్ 4(నిఘా న్యూస్): లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు మోదీని ఓడించారని తేల్చి చెప్పారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదని అన్నారు. మోదీ, అమిత్‌షాలు వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. ఈ ఎన్నిల్లో మోదీతో పాటు అదానీ కూడా ఓడిపోయారని సెటైర్లు వేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు తాము పోరాటం చేసినట్టు స్పష్టం చేశారు. ఇండియా మిగతా2లో..

## ప్రభుత్వ ఏర్పాటుపై... పవన్‌తో బాబు మంతనాలు

మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు

బాబును స్వాగతించిన పవన్ కుటుంబ సభ్యులు



మంగళగిరి జూన్ 4 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో స్పష్టమైన మెజారిటీ రావడంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత నారా చంద్రబాబు మిగతా2లో..

## ఫలితాలు నిరాశను కలిగించాయి

అయినా మళ్లీ పుంజుకుంటాం : కేటీఆర్

హైదరాబాద్ జూన్ 4(నిఘా న్యూస్): లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురు దెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో మిగతా2లో..





## ఎంతో చేశాను అయినా ఓడించారు

అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మల ప్రేమాను రాగాలు ఏమయ్యాయో

ఫలితాలపై ఆవేదన వ్యక్తం చేసిన జగన్

అమరావతి జూన్ 4(నిఘా న్యూస్): ఎన్నికల్లో ఓటమిపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం వెలువడ్డ ఫలితాల అనంతరం తాడేపల్లిలోని నివాసంలో సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు మిగతా2లో..

## ఏపీలో కక్ష సాధింపులు ఉండవు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

జవాబుదారీతనంతో పనిచేస్తాం

జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి



అమరావతి జూన్ 4(నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది ప్రజలు చారిత్రత్మాక తీర్పును ఇచ్చారని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీ ఎన్నికల్లో పోటీ చేసినా 21 అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానంలో విజయం సాధించిన సందర్భంగా మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్, వైసీపీ శ్రేణులు తమకు శత్రువులుకారని తేల్చిచెప్పారు. కక్ష సాధింపు చర్యలకు ఇది సమయం కాదని ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్షకు మిగతా2లో..

## బెంగాల్‌లో ఏకపక్షంగా దీదీ హవా

**న్యూఢిల్లీ జూన్ 4(నిఘా న్యూస్):** పశ్చిమ బెంగాల్‌లో దీదీ హవా కొనసాగుతున్నది. స్టేట్ అయినా సెంట్రల్ అయినా సింగిల్ హ్యాండ్‌తో తడాఖా చూపిస్తా అన్నట్టుగా తణమూల్ కాంగ్రెస్ దూసుకు పోతున్నది. మూడొంతుల సీట్లల్లో ఆధిక్యత కనబరుస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 42 లోక్ సభ స్థానాలు ఉండగా అందులో 32 సీట్లల్లో టీఎంసీ లీడ్‌లో ఉన్నది. బీజేపీ 9 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ కూటమి ఒక్క స్థానంలో ముందంజలో ఉన్నది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ బీజేపీ హవా కనిపిస్తున్న ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ మాత్రం కమల దళానికి అడ్డుకట్ట వేశారు. అసెంబ్లీ ఎన్నికల్లోలాగే పార్లమెంటు ఎన్నికల్లోనూ తణమూల్ కాంగ్రెస్ సత్తా చాటుతున్నది. 2021 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వందిమాగదుల శక్తిని ఒడ్డింది. కేంద్రమంత్రులంతా క్యూ కట్టి మరీ బెంగాల్‌లో ప్రచారం చేశారు. కానీ, దీదీని తట్టుకోలేక పోయారు. బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా అంతకు ముందు కంటే ఒక్క సీటు కూడా తగ్గకుండా పైపెచ్చు మరో సీటు పెంచుకుని టీఎంసీ బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల అనంతరం, రాష్ట్రంలో అల్లర్లు రేగాయి. పార్లమెంటు ఎన్నికలకు ముందు సందేశ్‌కాలి ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇది టీఎంసీని దెబ్బతీస్తుందని అనుకున్నారు. కానీ, ఆ తర్వాత ఘటన గురించి భిన్నమైన వాస్తవాలు ముందుకు వచ్చాయి. దీదీ ఎప్పటిలాగే తన హవాను కొనసాగించారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ టీఎంసీ తన మార్క్ రిజల్ట్‌ను తెచ్చుకునే అవకాశాలు ఉన్నట్టు ఫలితాల సరళి ద్వారా తెలుస్తున్నది. దీంతో ఫైర్ బ్రాండ్ దీదీని అడ్డుకోవడం అంత సులువు కాదని, స్టేట్ అయినా సెంట్రల్ అయినా ఆమె జైత్రయాత్ర కొనసాగిస్తారనే అంచనాలు వస్తున్నాయి.

## ఎపిలో ఎక్కడా ఖాతా తెరవని కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించాలనుకున్నా ఆమెకు అవకావం దక్కలేదు. ఆమె పోటీ చేసిన కడపలో ఘోరంగా ఓటమి చెందారు. అవినాశ్ రెడ్డి చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. అలాగే కాంగ్రెస్ ఎక్కడా కాతా తెరవలేదు. కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎపిలో రాజకీయం ప్రారంభించిన ఆమెకు చేదు అనుభవమే మిగిలింది. ప్రతిపక్షనేత వైయస్ జగన్ అక్రమాస్తుల కేసులో 16 నెలలు చంచల్‌గూడ జైల్లో ఉంటే, సోదరుడికి మద్దతుగా, పార్టీని ప్రజల్లో నిలబెట్టడం కోసం వేలాది కిలోవిరీటర్ల మేర ఆమె పాదయాత్ర సైతం చేసిందని పేర్కొన్నారు. ఇక 2019 ఎన్నికల్లో వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావడంతో అతడితో విభేదాలు వచ్చాయని చెబుతున్నారు. దీంతో వైయస్ షర్మిల పక్క రాష్ట్రం తెలంగాణ వెళ్లి, వైయస్ఆర్ తెలంగాణ పార్టీ స్థాపించిందని వివరిస్తున్నారు. ఆ క్రమంలో ఆ రాష్ట్రంలో రాజకీయంగా వైయస్ షర్మిల తీవ్ర వ్యతిరేక పరిస్థితులను సైతం ఎదుర్కొన్నారని వైయస్ఆర్ అభిమానులు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. దీంతో వైయస్ఆర్ టీపీని తన ప్రాణానికి ప్రాణంగా ప్రేమించి కన్నతండ్రికి అత్యంత ఇష్టమైన కాంగ్రెస్ పార్టీలో ఆమె విలీనం చేశారని చెబుతున్నారు. అనంతరం ఏపీ పీసీసీ అధ్యక్ష బాధ్యతలు సైతం ఆమె చేపట్టారు. దీంతో కడప లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి వైయస్ షర్మిల ఓడారని వారు వివరిస్తున్నారు. ఈ దశాబ్ద ప్రయాణంలో రాజన్న ముద్దుబిడ్డ వైయస్ షర్మిల పరిస్థితి దాదాపుగా అన్నింటిని కోల్పోయిందని వైయస్ఆర్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే వైయస్ జగన్‌తో ఉన్న రక్తబంధం తెగిపోయిందని, అలాగే మెట్టినిల్లు తెలంగాణలో రాజకీయం చేసి, మళ్లీ పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ తిరిగి వచ్చేసిందని వివరిస్తున్నారు. తాజాగా కడప ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిందని చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తన తండ్రి తుది శ్వాస వరకు కొనసాగిన హస్తం పార్టీతోనే తన స్నేహ హస్తం ఇచ్చి కొనసాగిస్తుందా లేకుంటే, అనుబంధం ఆత్మీయ అంతా ఒక బూటకం అంటూ సైలెంట్‌గా సైడ్ అయిపోతారా అని వైయస్ షర్మిల రాజకీయ భవిష్యత్తుపై మహానేత అభిమానులు ఓ విధమైన నిర్వేదంలో ఉన్నారు.

## ప్రభుత్వ ఏర్పాటుపై... పవన్‌తో బాబు మంతనాలు

(మొదటిపేజీ తరువాయి)

నాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ తో సమావేశం అయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వచ్చిన చంద్రబాబును పవన్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పరం అభినందనలు తెలియపర్చుకున్నారు. ఆ తర్వాత ప్రత్యేకంగా భేటీ అయిన ఇరువురు నేతలు. ప్రభుత్వ ఏర్పాటుతో పాటు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి సంబంధించిన ఏర్పాట్లపై సుధీర్ఘంగా చర్చించినట్టు తెలుస్తుంది. ఎన్డీయే సమావేశానికి హాజరయ్యే అంశం పైనా చంద్రబాబు– పవన్ కళ్యాణ్ ఇరువురు సమాలోచనలు జరిపినట్లు సమాచారం.

కాగా, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హృదయ పూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ భార్య కొణిదెల అన్నా లెజినోవా, కొణిదెల అకిరా నందన్ తో కలిసి చంద్రబాబు నాయుడిని సత్కరించారు. ఇక, పవన్ కొడుకు అకిరా నందన్ చంద్రబాబు ఆశీర్వాదం తీసుకున్నారు. అకిరాకు టీడీపీ అధినేత ఆశీస్సులు అందించారు.

## దేశ ప్రజలు... మోడీని ఓడించారు

(మొదటిపేజీ తరువాయి)


కూటమి ఐకమత్యంతో పని చేసిందని వెల్లడించారు. బీజేపీతో పాటు ఎన్నో సంస్థలతో పోరాడామని రాహుల్ వివరించారు. ఈ ఎన్నికల్లో మేం పోరాడింది కేవలం బీజేపీతోనే కాదు. ఎన్నో సంస్థలతో పోరాటం చేయాల్సి వచ్చింది. ఈ దేశ వ్యవస్థతో పోరాటం చేశాం. సీబీఐ,ఈడీ దర్యాప్తు సంస్థలతోనూ పోరాటం చేశాం. ఈ సంస్థలన్నింటినీ ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా తమ గుప్పిట్లో పెట్టుకుని ఆడించారు. దేశ ప్రజలు మోదీని ఓడించారు. ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు' బీజేపీ అహంకారంతో రాజ్యాంగ వ్యవస్థను దెబ్బతీసింది. దేశానికి ఇండియా కూటమి కొత్త విజన్ ఇచ్చిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై విరీడియాతో మాట్లాడారు. బీజేపీ నేతలు పార్టీలను విడదీసి సీఎంలను జైలులో పెట్టారని విమర్శించారు. మోదీ,అదానీల మధ్య ఉన్నది అవినీతి బంధం అని ఆరోపించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈడి,సీఐడీలను సొంత ప్రయోజనాలకు బీజేపీ వాడుకుందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రతి కార్యకర్త కష్టపడ్డారని అన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీ గెలుపుకోసం పనిచేశారన్న రాహుల్ వారందరికీ అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో బీజేపీతో పాటు అనేక సంస్థలతో పోరాడామని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మల్లి కార్జున ఖర్గేఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పోరాటం బవిష్యత్తు లో కూడా కొనసాగుతుందని తెలిపారు. భారత్ జోడో న్యాయ యాత్ర పార్టీకి ఎంతో ఉపయోగపడిందని అన్నారు. తమతో కలిసి నడిచిన అన్ని పార్టీలకు అభినందనలు అని అన్నారు. ఐక్యమత్యంతో మంచి ఫలితాలను సాధించామని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం గెలిచిందని అన్నారు. ఎన్నికల్లో ఏ పార్టీకి పష్టమైన మెజారిటీ రాలేదని ఇది మోదీ పరాజయం అని విమర్శించారు. విరీడియా సామవేశంలో సోనియా, జైరామ్ రమేశ్ కూడా పాల్గొన్నారు.

# జగన్ నియంతృత్వానికి గుణపాఠం

(మొదటిపేజీ తరువాయి)

అధికార వైకాపాను ప్రజలు ఈడ్చి అవతల పడేశారు. 175 అసెంబ్లీ సీట్లకు గాను తాజా సమాచారం మేరకు టిడిపి 136 సీట్లను గెల్చుకోబోతున్నది. ఇకపోతే పోటీచేసిన 21 స్థానాల్లో అఖండ విజయం సాధించి జనసేన చరిత్ర సృష్టించింది. బిజెపి ఏడు సీట్లను గెల్చుకుంది. దీంతో కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించగా వైకాపా పదిసీట్ల వద్దే ఆగిపోయింది. కుప్పంలో చంద్రబాబు, పులివెందులలో జగన్, పిఠాపురంలో పవన్‌కళ్యాణ్, తదితరులు విజయం సాధించారు. టిడిపి ప్రముఖులంతా విజయం సాధించారు.

నేరుగా ప్రజలకు డబ్బుల పందేరం చేసి, విజయంపై ధీమాగా ఉన్న జగన్‌ను ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. అభివృద్ధిని విస్మరించి, అప్పులు చేసి పంచడమే అభివృద్ధి నినాదంగా వెళ్లిన వైకాపాకు గట్టి గుణపాఠం చెప్పారు. ఈ క్రమంలో సిఎం పదవికి జగన్ రాజీనామా చేయగా కొత్త సిఎంగా చంద్రబాబు 9న అమరావతిలోనే ప్రమాణం చేయబోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుపై జనసేనాని పవన్ కళ్యాణ్‌తో కలసి చర్చించనున్నారు. ఎపిలో అవినీతి, అక్రమాలతో పాటు, రాక్షసకాండ సాగించిన వైకాపాను గట్టిగా బుద్ధి చెప్పారు. అధికారానికి పనికిరావని తీర్పు చెప్పారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా టిడిపి కూటమి 25కు 21 స్థానాల్లో విజయం సాధించే దిశగా ఉంది. వైకాపా కేవలం 4 సీట్లకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో గత ఐదేళ్లు సాగించిన అరాచక పాలనకు వైకాపా మూల్యం చెల్లించుకుంది. ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ దారుణ ఓటమి మూటగట్టుకుంది. కౌంటింగ్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ తెదేపా నేతృత్వంలోని



కూటమికి కనీస స్థాయి పోటీ ఇవ్వలేక పోయింది. చివరకు ప్రతిపక్ష హెూదా కూడా కోల్పోవడం గమనార్హం. ఆ హెూదా రావాలంటే 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాలి. కానీ వైకాపా మాత్రం. 10 సీట్లకే పరిమితమైంది. వార్ వన్ సైడ్' అన్నట్లుగా కూటమి దుమ్ములేపింది. జగన్ నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడుతూ కూటమికి ఘన విజయం కట్టబెట్టారు. ఇప్పటికే 117 స్థానాల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థులు మరో 17 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. వైకాపా కంటే మెరుగ్గా జనసేన సొంతంగానే 21 స్థానాల్లో గెలుపొందింది. మొదటినుంచి ఫలితాల సరళి చూసి వైకాపాకు ప్రతిపక్ష హెూదా అయినా దక్కుతుందా? అని రాజకీయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తం కాగా చివరకు అదే నిజమైంది. ఇకపోతే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అదరగొట్టింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఉమ్మడి విశాఖలో 2, ఉమ్మడి ప్రకాశంలో ఒకటి, ఉమ్మడి కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది.

ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. శ్రీకాకుళం జిల్లాలో పది నియోజక వర్గాలకు 8 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీ చేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ, జనసేన చెరో స్థానంలో పోటీచేయగా, ఆ రెండు చోట్ల బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు. విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 8 స్థానాల్లో జనసేన ఒక చోట విజయం సాధించాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, జనసేన ఐదు, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 9, జనసేన 6 స్థానాల్లో పోటీచేయగా ఆ రెండు పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలుపొందారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, బీజేపీ 2, జనసేన ఒక స్థానంలో పోటీచేయగా, ఆ మూడు పార్టీలు అన్ని స్థానాల్లో విజయం సాధించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 16, జనసేన ఒక నియోజకవర్గంలో పోటీచేయగా అన్ని స్థానాల్లో గెలుపొందాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, బీజేపీ ఒకచోట విజయం సాధించాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు ఉండగా, అన్ని చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఉమ్మడి విశాఖలోని అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రాజంపేట, పులివెందులలో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆలూరులో వైసీపీ గెలుపొందింది. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లె, పుంగనూరులో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. మంత్రులంతా ఓటమి చెందారు. జగన్ మాత్రమే పులివెందులలో విజయం సాధించారు.

# ఏపీలో కక్ష సాధింపులు ఉండవు

(మొదటిపేజీ తరువాయి)

అనుగుణంగా బలమైన పునాది వేసే సమయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా జవాబుదారితనంతో పనిచేస్తామని వెల్లడించారు. ఇక ఏపీకి చీకటి రోజులు ముగిసాయని అన్నారు. కూటమి ఏపీ ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. జనసేన 21 కి 21 సీట్లు గెలుస్తుందని అనుకోలేదు. భారతదేశంలో ఇంతవరకు జనసేనకు తప్పా ఏ పార్టీకి ఈ ఘనత దక్కలేదని సంతోషం వ్యక్తం చేవారు. వచ్చే ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నకు, ఆడబిడ్డలకు రక్షణగా ఉంటుందని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. మెగా డీఎస్సీ బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బలంగా ఉంటాయని ధీమాను వ్యక్తం చేశారు. పరిపాలనలో రాజకీయం ఉండదని భరోసా ఇచ్చారు. 2019లో నేను ఓడిపోయినా నాకున్న మానసిక స్థితి ఎలా ఉందో నేడు గెలిచినా అదే మానసిక స్థితి నాలో ఉందని, అదే ధైర్యంతో ఉన్నానని పేర్కొన్నారు. గెలుపు భయమేసినా అంతకంటే రెట్టింపుగా పనిచేసే బాధ్యత తమపై ఉందని అన్నారు. జనసేన ధర్మం కోసం నిలబడిందని, ఎన్నికల్లో ధర్మమే మన కోసం నిలబడిందని అన్నారు. వచ్చే రోజుల్లో నిర్మాణాత్మకంగా పనిచేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రజలకు చసేవచేసే లక్ష్యం మాదని, అందుకే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం అన్నారు. జవాబుదారీతనంతో కూడిన రాజకీయ ప్రభుత్వం, ఆలోచనా విధానం ఉంటుందన్నారు. జీవితమంతా దెబ్బలు తింటూ, మాటలు పడుతూ ఎదుగుతూ వచ్చాను. ఇకపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాల్సి ఉంటుంది. ఈ విజయం జనసేన, జనసైనికులు, వీరమహిళలది మాత్రమే కాదు. ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్షదన్నారు. మార్పు కావాలి. పాలన మారాలి. ఆలోచన నుంచి వచ్చిన విజయమిది. యువత, ఆడబిడ్డలు పడిన ఇబ్బందులను మరచిపోలేదు. రోడ్లు వేయకుండా గుంతలు వేశారు. అరాచకాలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే బాధ్యత మాది. అధికారులపై రాజకీయ ఒత్తిడి ఉండదు. రైతుకు కష్టమొస్తే అక్కున చేర్చుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. రాజకీయాల్లో నాకు డబ్బు అవసరం లేదు. డబ్బుకోసం, పేరుకోసం రాజకీయాల్లోకి రాలేదని పవన్ స్పష్టం చేశారు.

# ఎంతో చేశాను అయినా ఓడించారు

(మొదటిపేజీ తరువాయి)

ఆశ్చర్యానికి గురి చేశాయి. ఊహించని విధంగా ఫలితాలు వస్తాయని అనుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అవ్వతాతలు, అక్కాచెల్లెమ్మలు, రైత న్నలు చూయించిన ఆప్యాయత, ప్రేమాను రాగాలు ఫలితాల్లో ఏమయ్యాయో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు.

చాలిచాలని పెన్షన్ ను పెంచి అవ్వ,తాతల ఇంటి వద్దకే వెళ్లి అందజేశాం. వారి ఆప్యాయత ఏమైందో తెలియదు. అక్క చెల్లెలకు అన్ని రకాలుగా అండగా ఉన్నాం. జీరో వడ్డీ, ఆసరా, చేయూతను అందించాం, కోటి 5 లక్షల మంది అక్క చెల్లెళ్ల ప్రేమాభిమానులు ఏమయ్యాయో తెలియదని అన్నారు. పిల్లల చదువుల కోసం 12 లక్షల తల్లులు అకౌంట్లోకి డబ్బులు జమ చేశారు. 54 లక్షల మంది రైతన్నలకు పెట్టుబడి



సహాయం ఇచ్చాం. వీరి ఆప్యాయతా ఏమైందో తెలియదని అన్నారు. కోట్లాది మందికి మంచి చేసినా ఎక్కడ పొరపాటు జరిగిందో ఊహించలేక పోతున్నామని జగన్ తెలిపారు. అందరికీ మంచి జరగాలని ఆరాటపడ్డాం. ప్రజల కోసం మేలు జరుగాలని తాపత్రయపడ్డాం. ఎప్పుడు చూడని విధంగా మార్పులు తీసుకువస్తూ పేదలకు అండగా పనిచేశాం. గొప్ప పనులు చేసినా తరువాత వారి అభిమానం, ఆప్యాయత ఏమైందో తెలియని వివరించారు. ఏం జరిగిందో దేవుడికి తెలుసు. ఓటమి నెపాన్ని ఎవరిని ప్రశ్నించమని, ప్రజల తీర్పును శిరసా వహిస్తామని పేర్కొన్నా రు. పేదలకు అండగా ఉంటాం . పేదల పక్షాన అసెంబ్లీ లో ప్రతిపక్షంగా గళం విప్పుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతిపక్షంలో ఉండడం తమకు కొత్తేమి కాదని, రాజకీయ జీవితంలో ఎవరూ చూడని కష్టాలు అనుభవించాం. అంతకన్నా కష్టాలు ఇప్పుడు పెట్టినా కూడా సిద్ధంగా ఉన్నాం. సిద్ధంగా ఎదుర్కొంటామని ఆయన వెల్లడించారు.

# దేవగౌడ మనవడు... రేవణ్ణ ఘోర పరాజయం

(మొదటిపేజీ తరువాయి)

హాసన్‌లో ఓటమి పాలయ్యారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయస్ ఎం పాటిల్ 44 వేల ఓట్ల తేడాతో ప్రజ్వల్‌పై గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభమైన సమయంలో ప్రజ్వల్ ఆధిక్యంలో కొనసాగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వెనుకంజలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు 44 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 1.4 లక్షల మెజారిటీతో హాసన్ నుంచి ప్రజ్వల్ గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక ఈసారి కర్ణాటకలో బీజేపీతో పొత్తుతో జేడీ(ఎస్) కర్ణాటకలో పోటీ చేసింది.కాగా, ఇటీవల మహిళలపై లైంగిక దౌర్జన్యం, కిడ్నాప్ వంటి ఆరోపణలతో ప్రజ్వల్ రేవణ్ణ అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ప్రజ్వల్‌కు నిన్న వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ప్రజ్వల్‌ను సిట్ అధికారులు అంబులెన్స్‌లో సోమవారం శివాజినగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కోర్టుకు సమర్పించేందుకు అవసరమైన మూడు, నాలుగు రకాల వైద్యపరీక్షలు చేయాలని వైద్యాధికారులను కోరారు. దీంతో మెడికల్ కాలేజీ డీన్, సూపరింటెండెంట్ సమక్షంలోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజ్వల్‌ను కస్టడీకి తీసుకుని మూడు రోజులు గడిచింది. ఏ ప్రశ్న అడిగినా తాను తప్పు చేయలేదని, ఇదంతా రాజకీయ కుట్ర అని, తనను రాజకీయంగా వేధిస్తున్నారని చెప్పినట్లు తెలుస్తోంది.



## బిజెపికి కళ్లెం వేసిన ఓటర్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆధిక్యం ప్రదర్శిస్తోంది. గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది. యూపీ, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో నెక్ టు నెక్ ఫైట్ నడుస్తోంది. దేశం లోనే అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇండియా కూటమి హవా కొనసాగుతోంది. అక్కడి 80 స్థానాల్లో మెజారిటీ స్థానాలు కూటమి కైవసం చేసుకోబోతుంది.. ఇప్పటికే 40కి పైగా స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యం కనబరుస్తోండగా.. బీజేపీ 36 స్థానాల్లో మాత్రమే లీడింగ్ లో ఉంది. గత ఎన్నికల్లో 62 స్థానాలు ఈ రాష్ట్రం లోనే గెలిచిన బీజేపీకి, ఈ సారి ఎదురు గాలి వీస్తోంది. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలు ఉండగా.. ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్ లో 26 స్థానాల్లో ఎన్డీయే, 20 స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యంలో ఉంది. వెస్ట్ బెంగాల్ లోనూ తణమూల్ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది.. గత ఎన్నికల్లో 22 స్థానాలు సాధించిన టీఎంసీ.. ఈ సారి కూడా 22 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే, 2019 ఎన్నికల్లో 18 స్థానాలు గెలిచిన బీజేపీ మాత్రం 12 స్థానాల్లోనే లీడింగ్ లో ఉంది.. మెజారిటీ స్థానాలు సాధించాల్సిన పెద్ద రాష్ట్రాల్లోనే బీజేపీ నేతత్వంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో.. భారీ మెజారిటీపై అంచనాలు పెట్టుకున్న ఎన్డీయే 3 వందల స్థానాల దగ్గరే ఆగిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సవిరీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతున్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెచ్ఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు.

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె విరీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇక సరన్‌లో పోటీచేస్తున్న లాలూ చిన్న కుమార్తె రోహిణి ఆచార్యపై బీజేపీ అభ్యర్థి 998 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలు మారుతున్నాయి. ఇప్పుడు అంతా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టే ఛాన్స్ కోసం చూస్తున్నారు. యూటర్న్ రారాజు'గా పేరొందిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి యూటర్న్ తీసుకోబోతున్నారా? సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇండియా కూటమిని వీడి ఎన్డీఏలో చేరిన ఆయన.. ఇప్పుడు తిరిగి ఇండియా కూటమిలోకి వెళ్లబోతున్నారా? ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే.. ఆ ప్రశ్నకు అవుననే సమాధానాలే రాజకీయ విశ్లేషకుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి.


## ఫలితాలు నిరాశను కలిగించాయి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఖచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటా మన్నారు.

# బిఆర్ఎస్‌ను... చావు దెబ్బ కొట్టిన ఓటర్లు

**హైదరాబాద్ జూన్ 4(నిఘా న్యూస్):** తీవ్ర ఉత్కంఠ నడుమ కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల పరిణామాలతో అలర్ట్ అయిన పార్టీలు పార్లమెంట్ ఎలక్షన్‌లో డబుల్ డిజిట్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో 10 స్థానాలకు పైగా గెలుపే లక్ష్యంగా పని చేశాయి. కానీ, ఏ పార్టీ కూడా ఈ టార్గెట్‌ను రీచ్ కాలేదు.అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే హవాను కొనసాగించాలని అనుకుంది. 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసింది. బలమైన అభ్యర్థులను ఏరికోరి బరిలో నిలిపింది. కొన్ని స్థానాల్లో గెలుపు అంచనా ముందే వేసినా, మరికొన్నిచోట్ల కష్టపడితే డబుల్ డిజిట్ కచ్చితంగా అందుకోవచ్చని అనుకుంది. ఢిల్లీ నుంచి పార్టీ పెద్దలను పట్టుకొచ్చి విస్తతంగా ప్రచారం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తప్పులను ఎత్తిచూపుతూ కాంగ్రెస్ గెలుపు అవసరాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు. కానీ, అనుకున్న 14 సీట్ల టార్గెట్‌ని మాత్రం రీచ్ కాలేకపోయింది కాంగ్రెస్ దెబ్బ తిన్న పులి తిరిగి పంజా విసిరితే తట్టుకోలేరంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ గురించి తెగ ఊదరగొట్టాయి బీఆర్ఎస్ వర్గాలు. పార్లమెంట్ ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఇటు మీడియా ముందు, అటు సోషల్ మీడియాలో విస్తతంగా ప్రచారం చేశాయి. 12 సీట్లలో గెలుస్తామని కేసీఆర్ కూడా ధీమాగా చెప్పారు. బస్సు యాత్ర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏదో తిట్టామన్నట్టుగా బీజేపీపై విమర్శలు చేసి యాత్రను మమ అనిపించారు. చివరకు 12 కాదు కదా, ఘోర పరాజయాన్ని చవి చూశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ షేర్ పెంచుకుంది బీజేపీ. జాతీయ అంశాలే కీలకంగా ఉండే పార్లమెంట్ ఎన్నికల్లోనూ 10–12 సీట్లను టార్గెట్‌గా పెట్టుకుని పని చేసింది. మోదీ, అమిత్ షా, నడ్డా ఇలా జాతీయ నేతలంతా తెలంగాణకు క్యూ కట్టి ప్రచారం చేశారు. ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినదించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను తిట్టిపోశారు. కానీ, టార్గెట్‌ను మాత్రం అందుకోలేకపోయారు. డబుల్ డిజిట్‌కు తక్కువగానే సీట్లను సాధించారు. కానీ, పెరిగిన ఓట్ షేర్ బీజేపీకి బూస్టప్ అని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా మూడు ప్రధాన పార్టీల డబుల్ డిజిట్ ఆశ నెరవేరలేదు. మరోవైపు తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పోరు సాగింది. ముఖ్యంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకు, బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఇద్దరూ బరిలో నిలిచారు. అయితే ఇప్పటి వరకూ జరిగిన కౌంటింగ్లో రెండు సార్లు మాధవీలత అసదుద్దీన్ పై ఆధిక్యలోకి రావడం విశేషం. 12 రౌండు ముగిసే సమయానికి మాధవీలత కంటే అసదుద్దీన్ అధిక్యంలో కొనసాగారు. చివరి వరకు ఫలితం ఉత్కంఠగా సాగింది. ఒకానొక సమయంలో 33వేల ఓట్ల మెజార్టీతో అసదుద్దీన్ కు ఓట్లకు కాస్త దగ్గరగా వచ్చారు మాధవీలత. కానీ చివరి రౌండులో అసదుద్దీన్ విజయం




సాధించారు. ఇక అసదుద్దీన్ రాజకీయ నేపథ్యం చూస్తే.. హైదరాబాద్ నియోజకవర్గంలో 1984 నుండి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు. అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ వరుసగా 6 సార్లు ఈ స్థానంలో గెలుపొందారు. 1996లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు బీజేపీ తరఫున పోటీ చేసి సలావుద్దీన్ చేతిలో 73 వేల ఓట్లతో ఓడిపోయారు. తండ్రి ప్రస్థానం ముగిశాక 2004, 2009, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించారు అసదుద్దీన్ ఓవైసీ.



పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించిన బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కాశీ విశ్వనాథుని కండువా కప్పి రాజన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నమనేని వికాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

-వేములవాడ, జూన్ 4 (నిఘా న్యూస్):

## జగ్గంపేట శాసనసభ్యునిగా జ్యోతుల నెహ్రూ గెలుపు




**జగ్గంపేట, జూన్ 4 (నిఘా న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ జగ్గంపేట శాసనసభ్యుడిగా 52775 ఓట్ల మెజార్టీతో చరిత్రలో కని విని ఎరగని మెజార్టీతో గెలుపొందారు. జగ్గంపేట నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఇంతటి భారీ మెజార్టీతో గెలుపొందిన ఏకైక వ్యక్తి జ్యోతుల నెహ్రూ, 113593 ఓట్లు జ్యోతుల నెహ్రూకు ఓట్లు పోలు అయ్యాయి తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థితోట నరసింహం కు 60 917 ఓట్లు పోలవగా, ఇండిపెండెంట్ అభ్యర్థి పాఠం శెట్టి సూర్యచంద్రకు12531 ఓట్లు పోలయ్యాయి జగ్గంపేట చేరుకున్న జ్యోతుల నెహ్రూకు టిడిపి జనసేన బిజెపి నాయకులు పుర ప్రముఖులు పలువురు భారీ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ ర్యాలీ



**మనోహరాబాద్, జూన్ 4 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కళ్లకల్ గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలుపుతో కాల్లకల్ బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ విజయోత్సవరాల్లో నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, జక్కిడి నరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో బిజెపికి భారీ మెజారిటీ



**తూప్రాన్, జూన్ 4 (నిఘా న్యూస్):** మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో రఘునందన్ రావు భారీ మెజారిటీతో గెలుపొందడంతో తూప్రాన్ బిజెపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తూప్రాన్ అడ్డా బిజెపి గడ్డ అని తూప్రాన్ మున్సిపల్ లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకంటే అత్యధిక ఓట్లు సాధించామని తూప్రాన్ మున్సిపల్ లో 900 మెజార్టీ సాధించి రఘునందన్ రావుకు బహుమతిగా అందించామన్నారు. తూప్రాన్ మున్సిపల్ లో బిజెపి పార్టీకి యువకులు మేధావులు 5228 బిజెపికి ఓట్లు వేగా. కాంగ్రెస్ పార్టీకి 4,329, ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్ పార్టీ మూడవ స్థానంలో 3784 ఓట్లు వచ్చాయి. మోడీ ప్రభుత్వం మళ్లీ రావాలని విద్యార్థులు మేధావులు యువత బిజెపి వైపు ఓటు వేశారని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని వ్యాపారస్తులు ఆర్య వైశ్యులు తమ పార్టీ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు రాముని మహేష్ గౌడ్, విజయం నాయకులు కార్తీక్ గౌడ్, సంతోష్, పోతురాజు నాగరాజు నరసింహారెడ్డి, మన్నె సాయి అమర్ గుప్తా, శరత్, పృధ్వి, బద్రి, ఆడెపు మధుసూదన్ తరుణ్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకా నగర్ లో టిడిపి సంబరాలు



**చిలుకానగర్, జూన్ 4 (నిఘా న్యూస్):** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, కూటమి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళవారం సాయంత్రం ఉప్పల్ నియోజకవర్గ చిలుకానగర్ డివిజన్ లోని స్వామీ వివేకానంద చౌరస్తాలో టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శరత్ గూడపాటి, చిలుకానగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పబ్బతి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, తెలుగు యువత ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు హేమంత్ గౌడ్, మౌలాలి, శివ ఇంతియాజ్, మధు, ప్రదీప్, బంకా రమేష్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ వారోత్సవాలు



### గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డా.యానాల ప్రభాకర్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 4 (నిఘా న్యూస్):** మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న పర్యావరణ పరిరక్షకులను ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డా.యానాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా గత సం.వర్షాకాలంలో జిహెచ్ఎంసి, యుబిడి సహకారంతో టెక్కీ రైడ్ అండ్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నాగోల్లోని హనుమాన్ నగర్ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భాగస్వామ్యంతో మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ఆ మొక్కలను కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, జలమండలి సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ పర్యవేక్షణలో మొక్కలను సంరక్షించి కాలనీలో పచ్చదనాన్ని పెంచే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. ఆ కృషిని అభినందిస్తూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల బృందంతో కాలనీలో పర్యటించి ఆ మొక్కలకు సపోర్ట్ కర్రలను నాటుతూ పాదులు తీయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మొక్కలు నాటి సంరక్షించిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తో పాటు కాలనీవాసులకు అభినందనలు తెలియజేస్తూ ఖాదీ కండువాను కప్పి శుభాకాంక్షలు తెలియజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల ప్రచార కార్యదర్శి కే.సుభాష్ చంద్ర, స్టేట్ కన్వీనర్ డాక్టర్ టి.సురేందర్, వినోబా నగర్ డెవలప్మెంట్ సొసైటీ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ వై.శివారెడ్డి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఇంచార్జ్ సతీష్ పవన్ పాల్గొన్నారు.

# సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ

- మహిళా చట్టాల అమలులో పాలకులు విఫలం
- మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి కుమారి
- కొత్తగూడెంలో ఘనంగా మహిళా సమాఖ్య ఆవిర్భావ వేడుకలు




**కొత్తగూడెం, జూన్ 4 (నిఘా న్యూస్):** సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షణ అని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి అన్నారు. సిపిఐ అనుబంధ భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ డబ్ల్యూ) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఉత్సవాలు జరిపారు. తొలుత సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సదస్సులో లక్ష్మి కుమారి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మొట్టమొదటిగా పురుడుపోసుకున్న మహిళా సమాఖ్య నాటి నుంచి నేటి వరకు అలుపెరగని పోరాడం చేస్తోందన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ, చట్టాల అమలుకోసం అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఉందని, మహిళలాకు ఎక్కడ అన్యాయం జరిగినా స్పందిస్తూ న్యాయం జరిగే వారు బాధిత మహిళలకు అండగా నిలుస్తోందన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అసమానతలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమయ్యాయన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. భ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలోస్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాల్లు మామిడాల ధనలక్ష్మి, కరిష రత్నకుమారి, మంద నిర్మల, మేదిని లక్ష్మి, దార్ల లక్ష్మి, ఎస్ కె. షాహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, ఎం.అనసూర్య,ఎం.విజయలక్ష్మి, ఎస్ కె. షమీమ్, కె.నాగమణి,బి.శాంతి, ప్రమీళ సమ్మక్క, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో చరిత్ర సృష్టించిన కాంగ్రెస్ విజయం

- ప్రజల వాణిని ఆర్ఆర్ఆర్ ఢిల్లీలో వినిపిస్తారు
- ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, జూన్ 4 (నిఘా న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలన్నా దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లోక్ సభ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వని మెజారిటీని ఆర్ఆర్ఆర్ కు అందించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు. ఈ విజయం దేశం యావత్తు గర్వించేలా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకముంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 4,62,011 లక్షల ఓట్ల మెజారిటీతో చరిత్ర సృష్టించడంలో భాగస్వాములు అయిన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు అభినందనలు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక పరిధిలోని ప్రజలంతా ఏం కావాలని కోరుకుంటున్నారో, వారి పక్షాన ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ తన వాణిని వినిపిస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని సోనియమ్మ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ దిగ్గజాలు హర్షించేలా ఖమ్మంలోని కాంగ్రెస్ శ్రేణులంతా సంబురాలు చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

# గిరిజన యానాది జాతిపిత వెన్నెలకంటి

### ఘనంగా వెన్నెలకంటి రాఘవయ్య 127 వ జయంతి వేడుకలు



**పీలేరు, జూన్ 4 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా కె.వి.పల్లి మండలంలోని ఎస్టీ కాలనీలో గిరిజన యానాది జాతిపిత వెన్నెలకంటి రాఘవయ్య 127వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వెన్నెల కంటి రాఘవయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, సంఘ రాష్ట్ర కన్వీనర్ మద్దాలి ఇశ్రాయేలు, సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి మాట్లాడుతూ వెన్నెల కంటి రాఘవయ్య స్వరాజ్య సంఘం స్థాపకుడు, స్వాతంత్ర్యపోరాటయోధుడు, భారత ప్రభుత్వం నుండి పద్మ భూషణ్ అవార్డ్ గ్రహీత, న్యాయవాది, రాజకీయవేత్త, సంఘ సేవకుడు, నెల్లూరు గాంధీగా పేరుగాంచారు. స్ఫురద్రూపి. శుద్ధ ఖద్దరు వస్త్రాలను ధరించి, పట్టుదలతో, కార్యదీక్షతో, ధైర్యస్థైర్యాలతో ముందుకు నడిచిన దేశభక్తుడు. ఒక వినూత్న చరిత్రను సృష్టించిన చరిత్రకారుడు. వెన్నెలకంటి రాఘవయ్య బ్రాహ్మణ కులంలో పుట్టి గిరిజన యానాదుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, గిరిజన యానాదుల పిల్లల కోసం మొట్ట మొదటి సారిగా గురుకుల పాఠశాలలను స్థాపించిన మహనీయుడని కొనియాడారు. అలాంటి మహనీయుడు పుట్టిన తేదీనే మద్దాలి ఇశ్రాయేలు కూడా పుట్టినందుకు ఆయన అదృష్టవంతుడని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ మహిళా నాయకురాలు పులి మల్లిశ్వరి, సంఘ కోశాధికారి సిద్దు, పులి మహేష్, ఒంటేరు విజయ్ కుమార్ రెడ్డి, కుంచపు శివ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నెహ్రూ గెలుపు ప్రతీ కార్యకర్త విజయం

### గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు



**జగ్గంపేట, జూన్ 4 (నిఘా న్యూస్):** జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ విజయం ప్రతి కార్యకర్త గెలుపని గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు అన్నారు. ఎన్నో అక్రమ కేసులను భరిస్తూ, నెహ్రూ అజెండాను ముందుకు తీసుకెళ్లి దీటుగా నిలబడిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని కన్నబాబు తెలిపారు.అదే విధంగా జగ్గంపేట నియోజకవర్గంలో కుంటుబడిన అభివృద్ధిని జ్యోతుల నెహ్రూ ద్వారా ముందుకు తీసుకెళ్లడానికి సహకరించిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కూటమిలో భాగమైన జన సైనికులు, బిజెపి నాయకులు నెహ్రూ వెంట నడవడం, ఈ విజయంలో భాగస్వాములు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని కన్నబాబు అన్నారు. గోకవరం మండలంలో 15,521 ఓట్లు మెజార్టీ నెహ్రూకు ఇవ్వడం జరిగిందని, ఇది ఎన్నడూ జరగలేదని ఇంతటి భారీ మెజారిటీలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని కన్నబాబు తెలిపారు. అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడు సాధ్యం కాలేనిది కనివిని ఎరుగని రీతిలో 52,775 ఓట్లు మెజార్టీ జ్యోతుల నెహ్రూ సాధించారని ఇంతటి భారీ మెజార్టీ సాధించిన నెహ్రూకు గోకవరం మండలం తరుపున శుభాకాంక్షలు తెలిపిన కన్నబాబు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడకండి

### మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్



**కారేపల్లి, జూన్ 4 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ మాట్లాడుతూ వెలువడిన ఫలితాలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు కొంత నిరాశ పరిచింది. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల తరఫున పోరాడుతుంది. బిఆర్ఎస్ ఎన్నో ఒడిదొడుకులను చూసింది. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది ఉన్న వాళ్లను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని అదేవిధంగా వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. వైర నియోజవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బానోత్ మదన్ లాల్ నాయకత్వంలో సింగరేణి మండలం లో పార్టీని అభివృద్ధి పథంలో నడిపి త్వరలోనే స్థానిక ఎలక్షన్లో అన్ని గ్రామ పంచాయతీలు ఎంపీటీసీలు జడ్పిటిసి గెలుస్తున్నామని అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు.

## ధార్మిక చింతనతో నీతి భావం అలవడుతుంది

### డాక్టర్.మల్లు వేంకటరెడ్డి





**కర్నూలు/జూపాడుబంగ్లా, జూన్ 4 (నిఘా న్యూస్):** ప్రతి మానవుడు ధార్మిక చింతనను అలవరచుకోవాలని, తద్వారా నైతికత, సంఘనీతి, స్నేహ శీలత్వం అలవడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, బన్నూరు గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు మంగళవారం సాయంత్రం ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసిన సందర్భంగా వారు ప్రారంబోపన్యాసం చేశారు. భగవద్గీత ప్రచారకులు వి.నాగేశ్వర రెడ్డి గీతా సారాంశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎ.వెంకట రమణా రెడ్డి, బి.రవికుమార్, వి.నాగశేషయ్య, వి.ఓంకారమాచారి, ఎన్. వెంకటరమణారెడ్డి, ఎన్.నాగిరెడ్డి, జి.పుల్లయ్య గౌడ్, మద్దమ్మ, సరస్వతమ్మ వెంకట లక్ష్మమ్మ, లక్ష్మీ దేవమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మచ్చలేని వ్యక్తిత్వంతో సేవలందించాను


### పార్టీ శ్రేణులందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఓటమి చెందిన నామ



**ఖమ్మం, జూన్ 4 (నిఘా న్యూస్):** తాను గెలిచినా ఓడినా నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్యలోనే ఉంటానని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గెలిస్తే పొంగిపోయేది లేదు ఓడితే కుంగేది లేదని అన్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రశ్నించే గొంతుకగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని వెల్లడించారు. ప్రజల కనీస సదుపాయాల కోసం కొట్లాడతాని చెప్పారు. ఎంపీగా ప్రజా సేవే లక్ష్యంగా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా మచ్చలేని వ్యక్తిత్వంతో ప్రజలకు సేవలు అందించానని గుర్తు చేశారు. గెలిచిన రఘురాంరెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు తెలిపారు.

## కొండా చేతిలో ఓటమిపాలైన రంజిత్ రెడ్డి

### కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన రంజిత్ రెడ్డి



**వికారాబాద్, జూన్ 4 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో తన ఓటమిని అంగీకరించిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థి గా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న ఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతిలో రంజిత్ రెడ్డి ఓడిపోయారు. బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లక్ష 43 వేల 317 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఓడిపోయిన ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి బిజెపి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి గాలి అధికంగా వియడంతో తద్వారా ప్రజలు బిజెపి పార్టీకి మద్దతు తెలిపారని పేర్కొన్నారు. తన ఓటమికి కారణం తానే నైతిక బాధ్యత వహిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలలో కష్టపడి పనిచేసిన కానీ, బిజెపి గాలిలో ఓటమి పాలయ్యామని వివరించారు.



హైదరాబాద్ ఎంపీగా మరోసారి అసదుద్దీన్ ఓవైసీ ఘన విజయం సాధించడంతో ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. యాకత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ స్వీట్లు పంచారు. టపాసులు కాలుస్తూ వేడుకలు నిర్వహించారు.
*-యాకత్ పురా, జూన్ 4 (నిఘా న్యూస్):*

## దేవరుప్పలలో కాంగ్రెస్ సంబురాలు



**దేవరుప్పుల, జూన్ 4 (నిఘా న్యూస్):** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజారిటీతో విజయం సాధించగా దేవరుప్పుల మండల కేంద్రంలోని జనగామ–సూర్యాపేట రహదారి చౌరస్తాలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో టపాసులు పేల్చి,ఆనందంతో రంగులు చల్లుకొని కిలో మీటర్ మేర డిజె పాటలకు స్టెప్పులేస్తూ సంబురాలు జరుపుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గం నుంచి పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి కడియం కావ్యకు భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలకు తెలుపుతున్నానని,రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్రతో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మాండమైన తీర్పునిచ్చారని, త్వరలో రాహుల్ గాంధీ భారత దేశ ప్రధాని కాబోతున్నాడని తెలిపారు.

## కాంగ్రెస్ నుండి.. గాజుల యాదగిరిని సస్పెండ్ చేస్తూ గ్రామ శాఖ తీర్మానం



**వలిగొండ, జూన్ 4 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ఇతర పార్టీలతో అంటకాగుతున్న గ్రామానికి చెందిన గాజుల యాదగిరి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అతని పార్టీ నుండి బహిష్కరించినట్లు తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. దీనిని మండల కాంగ్రెస్ పార్టీ కూడా ఆమోదించడం జరిగిందని తెలిపారు. నేటి నుండి గ్రామంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు, అధికారిక పార్టీ కార్యక్రమాలకు, పార్టీ నాయకులతో సంబంధం లేదని పార్టీకి నష్టం ఏర్పడే విధంగా వ్యవహరిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్కే రసూల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు పులిపలుపుల రాములు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజమూర్ శ్రీను గ్రామ కార్యదర్శి ఏనుగుల నరసింహ ఉపాధ్యక్షులు కాడిగల్ల రవి పట్టటి జగన్ దాసరి యాదగిరి అరూర్ సర్వయ్యతదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో కాంగ్రెస్ నేతల సంబరాలు



**అడ్డగుడురు, జూన్ 4 (నిఘా న్యూస్):** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందడంపై అడ్డగూడూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అడ్డగూడూర్ పట్టణ శాఖ అధ్యక్షుడు పూల పెల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి బానసంచా కాల్చి డిజె సౌండ్స్ తో డాన్సులు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఎంపీటీసీ గూడెపు భారతమ్మ గూడెపు పాండు, కడారి రమేష్, బైరెడ్డి అశోక్ రెడ్డి,నాగులపల్లి రమేష్ మారిశెట్టి మల్లేష్ పాక సింహాద్రి, గడ్డం సోమన్న,బండారి నవీన్,డప్పు వెంకన్న,మందుల వెంకటేష్, గూడెపు వెంకటయ్య, కుతాటి నరేష్, ఏనుగు నరేష్, మహిళలు నాయకురాలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### హబ్సిగూడలో కక్కిరేణి ఆధ్వర్యంలో సంబరాలు



**హబ్సిగూడ, జూన్ 4 (నిఘా న్యూస్):** ఈటల రాజేందర్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలవడంతో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి టపాకాయలు కాలుస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ ఈటెల రాజేందర్ గెలుపు మల్కాజ్గిరి అభివృద్ధికి మలుపు అని పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం పురోభివృద్ధిని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, డివిజన్ నాయకులు కార్యకర్తలు భూత్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెదక్ లో బిఆర్ఎస్ కంచు కోటకు బీటలు

- మెదక్ గడ్డపై బిజెపి రఘునందన్ రావు విజయం
- జహీరాబాద్ లో కాంగ్రెస్ హవా
- రెండవ స్థానంలో కాంగ్రెస్ నీలం మధు
- మూడవ స్థానం లో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డి





**సంగారెడ్డి, జూన్ 4 (నిఘా న్యూస్):** మెదక్ పార్లమెంటు గడ్డ పై గట్టి పట్టున్న బిఆర్ఎస్ పార్టీ ఘోర పరాభవం చవి చూసింది. పార్లమెంట్ పరిధి లో ఏడు నియోజక వర్గల్లో స్వంత పార్టీ ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్న వారు ఉనికి చటుకోవడంలో విఫలం చెందారని చెప్పక తప్పటం లేదు. రాష్ట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పురిటి గడ్డ లో చెదు అనుభవం ఎదురైంది. మెదక్ పార్లమెంటు స్థానం అరు నుర్రైన బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని భావించారు. బిజెపి కాంగ్రెస్ కార్నర్ చేసిన బి అర్ ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావ్ ప్రజలను తమ అభివృద్ధి నమూనాలు చూపి తిప్పుకొనే ప్రయత్నం ఫలించలేద నిస్పష్టం చేశారు. ప్రజలు .రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నామనీ తామే గెలుస్థామని ధీమాతో ఉన్నారు. ఎన్నికల ప్రచారం అరు గ్యారంటీలు ప్రజలకు అంత ఆకర్షించ లేదనీ తెలుస్తోంది.నరేంద్ర మోదీ అవినీతి రహిత పాలనకు దేశ ప్రగతిపై ప్రజలు మొగ్గు చూపారు. అన్ని రౌడ్స్ బిజెపి కాంగ్రెస్ గట్టి పోటీలో తలపడ్డాయి. బిఅర్ఎఎస్ పార్టీ ప్రతి స్వల్ప మెజార్టీ తోనే సర్దుకుంది. ప్రతీరౌండ్ లో బిజెపి తమ ఆధిక్యతను చాటింది.ఓట్ల లెక్కింపు లో బిజెపి తమ ఆధిక్యతను చాటింది.బిజెపి అభ్యర్థి రఘునందన్ రావ్ 34 వేల282 ఓట్ల మెజారిటీ గెలిచారు. జహీరాబాద్ అభ్యర్థి సురేష్ షేట్కార్ భారీ మెజారిటీ బీబీ పాటిల్ పైగెలుపొందారు. రఘునందన్ రావు బిఅర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులను మట్టి జరిపించారు. బిసి సామాజిక వర్గం తోడుగా నిలుస్తుందని. భావించినప్రభావం అంతంతగనే చూపారని చెప్పక తప్పటం లేదు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ పార్లమెంట్ సీటు తమ ఖతాలో వేసుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేసినా ఫలితం బిజెపి వరించింది. వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ జగ్గారెడ్డి మైనంపల్లి హనుమంతా రావ్ సవాల్ గా తీసుకొన్నా వారి చరిష్మా పనిచేయలేదు. అధికార పార్టీ కంగు తినడం తో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయమైయింది. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు రెండవ స్థానంలో నిలిచారు. బిఅర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ మూడవ స్థానంలో సారి పెట్టుకోవాలి వచ్చింది. మొత్తం మీద మెదక్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేసింది. బిజెపి గెలుపుతో శ్రేణులు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

# రావినారాయణ రెడ్డి 117వ జయంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట రథసారథి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సిపిఐ తొలితరం ముఖ్యనేత కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి 117వ జయంతిని మంగళవారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ భావజాలాన్ని పటిష్టంగా బలపరిచిన గొప్ప వామపక్ష నాయకుడని, సుమారు 700 ఎకరాల సొంత భూమిని పేదలకు పంచిన తొలి భూ పోరాటనాయకుడని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చిన సిపిఐ రథసారదని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే కుంట్లూరు పరిధిలోని మూడు కాలనీలను రావి నారాయణ రెడ్డి పేరుతో భూ పోరాటం ద్వారా గుడిసెలు వేసి ఇల్లు లేని నిరుపేదలకు సిపిఐ ఆధ్వర్యంలో స్థలాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర్ హరిసింగ్ నాయక్ యేశాలనర్సింహా,కాటిఅరుణ,దాసరి ప్రసాద్, నారాయణ, పొన్నాల యాదగిరి అలెంకి వెంకటేష్, యాదగిరి నిరంజన్,సైదులు ముదిరాజ్ మహేందర్, దేవమ్మ, చందన, సుజాత మధు, వినోద్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో నైతిక విజయం కాంగ్రెస్ దే

- బిఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై బీసీ బిడ్డ పై కుట్ర చేశాయి
- కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



**సంగారెడ్డి, జూన్ 4 (నిఘా న్యూస్):** మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ద నైతిక విజయమని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంలో భాగంగా ఒక్కటై బీసీ బిడ్డను ఓడించడానికి కుట్ర చేశారని ఆరోపించారు. రెండు పార్టీల అంతర్గతంగా ఒప్పందంతో బిజెపి అభ్యర్థిని గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డకు అవకాశం కల్పిస్తే ఓర్వలేక కుట్రలు పన్నారన్నారు. అయినా ప్రజలు ఆ పార్టీల కుట్రలను తిప్పికొడుతూ తనకు నైతిక విజయం అందించేలా ఓట్లను వేశారన్నారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు నుంచి తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ల తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం కష్టపడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు తనను కుటుంబ సభ్యుడిలా ఆదరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఓడినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

# బండి గెలుపుతో సిరికొండలో సంబరాలు



**కథలాపూర్, జూన్ 4 (నిఘా న్యూస్):** దేశ వ్యాప్తంగా జరిగిన లోక్ సభ ఎన్నికలలో కరీంనగర్ బీజేపీ ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కథలాపూర్ మండలంలో జగిత్యాల జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు విజయ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భాజపా దేశ వ్యాప్తంగా విజయ దుందుభి సాధించిందని ప్రధానిగా మూడవసారి నరేంద్ర మోడీని దేశ ప్రజలు ఎన్నుకున్నారని అభివృద్ధికి ప్రజలు ఓటు వేశారని 52 సంవత్సరాల తర్వాత మూడవసారి దేశ ప్రధానిగా గెలుపొందడం మోడీకి మాత్రమే సాధ్యమని ఈ విజయం విపక్షాలకు చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,బిజెపి నాయకులు బద్రి సత్యం, తెడ్డు మహేష్, మల్యాల మారుతి, వడ్డాటి సునీల్, గాండ్ల స్వామి, దూలురి శ్రీను, మల్యాల శ్రీకర్, ప్రమోద్, జకమొకల మారుతీ,లింగేశ్వర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో కాంగ్రెస్ సంబరాలు



**ధర్మపురి, జూన్ 4 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో పెద్దపెల్లి పార్లమెంటు ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలవడంతో ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. పెద్దపెల్లి ఎంపీగా గెలిపొందిన గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ నాయకులు,మాజీ విఎస్ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్ ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు దేవి జనార్ధన్, కొడారి అంజన్న,కాడే సూర్యనారాయణ,కొత్త నరసింహులు, కాంపల్లి రాజేశం,సోగాల తిరుపతి, పాలకుర్తి రాజసం గౌడ్,ఎండి హాఫీజ్,శంకరయ్య,ఒరెం చిరంజీవి, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## మహిళా నేతను పరామర్శించిన ఎమ్మెల్యే



**ఉప్పల్, జూన్ 4 (నిఘా న్యూస్):** మలక్ పేట్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు చెప్పాల లతా రెడ్డిని మంగళవారం పరామర్శించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి వరమర్శించారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, పిల్లల చదువు విషయంలో ఎలాంటి అవసరం ఉన్నా అండగా ఉంటానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాయసం గోపాల్, అలెగ్జాండర్, సిహెచ్ రాములు ఎక్కటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మంగళవారం పాలు పండ్లు రొట్టెల పంపిణీ

### విశ్వ హిందూ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల



**గోకవరం, జూన్ 4 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరు సమాజసేవలో భాగస్వాములు కావాలని విశ్వ హిందూ ధర్మపరిరక్షణ రామ సేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ హాస్పటల్ వద్ద రోగులకు, గర్భిణీలకు పళ్ళు, పాలు, రొట్టెలను పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేలుగా సమాజ సేవ కార్యకమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి మంగళవారం గోకవరం ప్రభుత్వ హాస్పటల్ లో రోగులకు,గర్భిణీలకు,పళ్ళు, పాలు,రొట్టెలు పంపిణి చేస్తున్నానని, అంతేకాకుండా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా సహాయ పడటం దేవుడు ఇచ్చిన వరం అని అన్నారు.ప్రతి వ్యక్తి తన వంతు సమాజనికి ఎంతో కొంత సహాయపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు,ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధరావు శర్మ,హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ వనజ,కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్, కంబాల చక్రదారుడు, తొరం తేజ కిరణ్ మాకరపు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతుర్తి గ్రామంలో జనసేన సంబరాలు



**ధర్మపురి, జూన్ 4 (నిఘా న్యూస్):** దొంగతుర్తి గ్రామంలో జనసేన పార్టీ నాయకుల సంబరాలు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిఠాపురం ఎమ్మెల్యేగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అఖండ విజయం సాధించడంతో ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు,పవన్ కళ్యాణ్ అభిమానులు,నాయకులు పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా టపాసులు కాల్చి,స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం నాయకులు పరమేష్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపించిన పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ను గెలిపించిన పిఠాపురం ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.పవన్ కళ్యాణ్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పల్లపు సది, జవ్వాజి ప్రశాంత్,పొలాగని ప్రశాంత్,సతీష్,దిలీప్, మోహన్ అభి,రాజు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటిలో కాలుష్యం లేదని నిర్ధారణ

### కాలనీలో జలమండలి అధికారుల పర్యటన



**బాగ్ అంబర్ పేట్, జూన్ 4 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ స్ట్రీట్ నెంబర్ 15, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న కాలనీలో మంగళవారం తెల్లవారు జామున జలమండలి అధికారులు, సిబ్బంది పర్యటించారు. జలమండలి అంబర్ పేట(అడిక్ మెట్) సబ్ డివిజన్ డిజిఎం విష్ణువర్ధన్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ సిబ్బంది కాలనీలో పర్యటించి నల్లాలలో సరఫరా అవుతున్న నీటిని తనిఖీ చేశారు. కాలనీలోని ప్రతి ఇంటిలో అధికారులు నీటిని టెస్టింగ్ మిషన్ ద్వారా తనిఖీ చేశారు. నల్లాలలో సరఫరా అవుతున్న తాగునీటిని అధికారులు టెస్ట్ చేసి నీటిలో పొల్యూషన్ లేదని నిర్ధారించారు.

## అనంతగిరిలో కాంగ్రెస్ కు భారీ మెజారిటీ



**కోదాడ, జూన్ 4 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అనంతగిరి మండలం నుండి 9596 ఓట్ల భారీ మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు అనంతగిరి మండలం కాంగ్రెస్ కమిటీ తరపున మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం









## రాష్ట్రాన్ని దివాలా చేసిన వైసిపికి గుణపాఠం చెప్పిన ప్రజలు

**తిరుపతి, జూన్ 4 (నిఘా న్యూస్):** తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో రేణిగుంట రోడ్డు తిరుపతి పార్లమెంట్ కార్యాలయము నందు పార్టీ విజయోత్సవ సంబరాల్లో భాగంగా చంద్రబాబు నాయుడు కటౌట్ కు పాలాభిషేకం చేస్తూ ఓటు రూపంలో ప్రజలిచ్చిన తీర్పునకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాష్ట్ర అభివృద్ధి కావాలంటే ఒక్క చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ఎన్నో విధాలుగా ఆలోచించి ప్రజల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడిగా గుర్తింపు పొందిన చంద్రన్నకు ముఖ్యమంత్రి పదవి కట్టడానికి సరైన తీర్పు ఇచ్చారని కొనియాడారు. ఐదు సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులకు గురిచేసి ఏమాత్రం పట్టించుకోకుండా తగినంత రాష్ట్రాన్ని దివాలా చేసిన వైసిపి పార్టీకి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాటాన్ని ఇచ్చారు ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను ఉమ్మడి మేనిఫెస్టో లోని సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా అమలు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేయడం అభినందనీయమని తెలియజేశారు. ఇన్నాళ్లు కార్యకర్తలందరూ కష్టపడిన కష్టాన్ని గుర్తించి వారికి తగిన విధంగా న్యాయం చేయడానికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని తెలియజేశారు. రైతులకు కార్మికులకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లందరికి కూడా తగిన రీతిలో అభివృద్ధి చేయడానికి ఎన్నో పథకాలతో ముందుకు రావడానికి ఒక చంద్రబాబు నాయుడు దేనని తెలియజేశారు. అంనతరం సంబరాల్లో భాగంగా నరసింహా యాదవ్ పనబాక లక్ష్మీ నాయకులు ఎన్ వి,ప్రసాద్, శ్రీధర్ వర్మ, కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరితో కలసి పంచుకున్నారు. మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి విజయవంతం కావడానికి కూడా ప్రజల సహకారంతో కార్యకర్తలు శ్రమించిన తీరు ఎంతో ప్రశంస నీయమైనదని కొనియాడారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ద్వారా జనసేన పార్టీ అధినాయకుడు అభినందనీయమని తెలియజేశారు. ఇకపోతే రాష్ట్రానికి నూటికి నూరు శాతం అభివృద్ధి పథంలో నడవడానికి తప్పనిసరిగా ఉండాలని కేంద్రాన్ని కోరారు. ఈ సంబరాల కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఎం కృష్ణ యాదవ్, రామా యాదవ్ తిరుపతి పార్లమెంటు కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహర్ ఆచారి పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, పుష్పావతి పుష్పావతిపార్లమెంట్ మీడియా చింత చెంగయ్య పార్లమెంట్ అధికార ప్రతినిధి సురేందర్ నాయుడు బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సదాశివం వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు శాంతి యాదవ్ సింధుజ చింతా భరణి యాదవ్ హేమంత్ యాదవ్ బాలకృష్ణ నాయుడు ఎన్టీఆర్ అభిమానులు నాని వారి మిత్రబృందం, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలిచిన ఆరణిని అభినందించిన నేతలు






**తిరుపతి, జూన్ 4 (నిఘా న్యూస్):** ఎన్డీఏ కూటమి తిరుపతి అభ్యర్థి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును టిడిపి బీసీ నాయకులు జగన్నాథం రామారావు కలిసి తిరుపతిలో అత్యధిక మెజారిటీతో గెలిచిన శ్రీనివాసులును అభినందించారు. ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేస్తూ ముందుగానే ముద్రించిన అరణి శ్రీనివాసులు ఎమ్మెల్యే తిరుపతి నేమ్ ప్లేట్ ను బహుకరించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అలాగే బిజెపి కూటమితో ఆంధ్ర రాష్ట్రంలో మునుపెన్నడు లేని విధంగా అత్యధిక శాసనసభ స్థానాలను సాధించామని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ప్రజలను రాష్ట్రాన్ని తీసుకెళ్లాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలు పార్టీని నమ్ముకుని అత్యధిక మెజార్టీతో అన్ని స్థానాలలో గెలిపించాలని, నేడు రాష్ట్రం ఉన్న పరిస్థితులు చూస్తూ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని మనలను నమ్ముకుని ప్రజలు ఓట్లు వేశారని గుర్తు చేశారు.

## మధిరలో బిజేపీ శ్రేణుల సందడి





**మధిర, జూన్ 4 (నిఘా న్యూస్):** లోక్?సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి విజయదుందుభి మోగించడంతో బీజేపీ మండల ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే కూటమి మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడం, రాష్ట్రంలో 8 స్థానాల్లో సత్తా చాటడంతో టపాసులు కాల్చి బీజేపీ శ్రేణులు సందడి చేశారు. తెలంగాణలో బీజేపీ మొత్తం 8 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంది. ఈ విజయోత్సవాల్లో అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్,రూరల్ అధ్యక్షులు గుండా శేఖర్ రెడ్డి,జిల్లా మన్కిబాద్ కన్వీనర్ మార్సకట్ల స్వర్ణకర్,కాశీరామ్, శివరాజు సుమంత్,దసరి. సాయి,మాదిరాజు సాయి, దోర్నాల రవీంద్ర, అజర్ ఆంజనేయులు, కుక్కల రాము,కనకాచారి, జనసేన చింటూ, మురళి, జనసేన జిల్లా నాయకులుధనిశెట్టి సంపత్, బొడ్డు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలు అధైర్య పడవద్దు

### వైసిపి ఓటమిపై కేకే రాజు స్పందన



**విశాఖపట్నం, జూన్ 4 (నిఘా న్యూస్):** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వెలువడిన ఫలితాలలో వైసిపి ప రా జ య ం పొందడంతో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కేకే రాజు స్పందించారు. ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై ప్రజా తీర్పును శిరసా వహిస్తానని అన్నారు. ఈ ఫలితాలను చూసి ఎవరు అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్తకు నేను ఎల్లప్పుడు అండగా ఉంటానని కార్యకర్తలను ఓదార్చారు. అలాగే జరిగిన ఎన్నికల్లో నా వెంటే ఉంటూ రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఖమ్మంలో కాంగ్రెస్ కు 4,67,847 ఓట్ల మెజారిటీ

### భారీ విజయం సాధించిన రామసహాయం రఘురామిరెడ్డి



**ఖమ్మం, జూన్ 4 (నిఘా న్యూస్):** ఖమ్మం లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ మంగళ వారం ప్రశాంతంగా కొన సాగింది. ఖమ్మం పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన రామసహాయ ం రఘురామిరెడ్డి భారీ విజయం సాధించారు. సుమారు 4,67,847 ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. కాంగ్రెస్ గెలుపుతో బీఆర్ఎస్ తన సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. రఘురాంరెడ్డి గెలుపు కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు బాధ్యతలు తీసుకొని ప్రచారం చేశారు. ఈ స్థానం ఇన్చార్జీ పొంగులేటి శ్రీనివాస్ అన్నీ తానై వ్యహరించి రఘురాంరెడ్డి గెలుపులో కీ అయ్యారు. సీనియర్ నేత రామసహాయం సురేందర్ రెడ్డి కుమారుడే రఘురాంరెడ్డి. మంత్రి పొంగులేటికి వియ్యంకుడు అవుతారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డికి పోలైన ఓట్లు:759603. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకి పోలైన ఓట్లు 297592. బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావుకి పోలైన ఓట్లు 117075. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, కాంగ్రెస్ కు 7326, బీఆర్ఎస్ కు1490, బీజేపీకి 1561 ఓట్లు పడ్డాయి.

# ఉమ్మడి జిల్లాలో కూటమిదే విజయం

### టిడిపి ఎనిమిది, బీజేపీ ఒకటి,జనసేన ఒకటి

### భారీ మెజారిటీతో గెలుపొందిన కూటమి అభ్యర్థులు

**శ్రీకాకుళం, జూన్ 4 (నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల్లో ఎవరూ ఊహించని ఫలితాలు వెలువడ్డాయి. కూటమి అభ్యర్థులు విజయ బాహుటా ఎగురవేయగా,వైఎస్ఆర్సీపీ పార్టీకి కోలుకోని గట్టి దెబ్బతలింది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు, శ్రీకాకుళం,విజయనగరం పార్లమెంటు స్థానాలు కూటమి అభ్యర్థులు కైవసం చేసుకొని తిరుగులేని ఆధిక్యత సాధించాయి. జిల్లాలో శ్రీకాకుళం అసెంబ్లీ స్థానాన్ని కూటమి అభ్యర్థి గొండు శంకర్, వైసిపి అభ్యర్థి రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుపై 50,593 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అలాగే టెక్కలి అసెంబ్లీ స్థానాన్ని కూటమి అభ్యర్థి,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు, వైసిపి అభ్యర్థి మరియు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై 32,000 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నరసన్నపేటలో కూటమి అభ్యర్థి బగ్గు రమణ మూర్తి వైసిపి అభ్యర్థి మరియు మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన కృష్ణదాస్ పై 26,742 ఓట్ల మెజార్టీ సాధించారు. ఇచ్ఛాపురంలో కూటమి అభ్యర్థి బెందాళం అశోక్ వైసిపి అభ్యర్థి జెడ్.పి ఛైర్పర్సన్ పిరియా విజయపై 34,602 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పాతపట్నంలో కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు వైసిపి అభ్యర్థి రెడ్డి శాంతిపై 24,405 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎచ్చేర్ల నియోజక వర్గంలో కూటమి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు వైసిపి అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్ పై 28,247 ఓట్ల మెజార్టీతో విజయ బాహుటా ఎగురవేశారు. ఆమదాలవలస కూటమి అభ్యర్థి కూన రవికుమార్ వైసిపి అభ్యర్థి శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాంపై 33,183 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పలాస నియోజక వర్గంలో కూటమి అభ్యర్థి గౌతు శిరీష వైసిపి అభ్యర్థి మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజుపై 39.283 ఓట్ల మెజార్టీ సాధించారు. పాలకొండ నియోజక వర్గంలో కూటమి అభ్యర్థి నిమ్మక జయకృష్ణ వైసిపి అభ్యర్థి కళావతిపై 12,244 ఓట్ల మెజార్టీ సాధించారు. ఇక రాజాం నియోజక వర్గంలో కూటమి అభ్యర్థి కొండ్రు మురళీ మోహన్ వైసిపి అభ్యర్థి తలే రాజేశ్వరిపై 18,550 ఓట్లు మెజార్టీ సాధించారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఒక్క అసెంబ్లీ స్థానాన్ని కూడా వైసీపీ గెలవకపోవడం అధికార పార్టీపై ప్రజలకు ఉన్న వ్యతిరేకతకు అద్దం పడుతుంది.

# చంద్రగిరిలో చెవిరెడ్డి ఓటమి


- 30 ఏళ్ల రికార్డు బద్దలు కొట్టాం
- కూటమి సహకారం, కార్యకర్తలు కృషి ఫలించింది
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



**చంద్రగిరి, జూన్ 4 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గంలో నా గెలుపు ప్రజలకు అంకితమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పై 43,396 ఓట్ల భారీ మెజార్టీ తో గెలుపొందారు. బుధవారం కౌంటింగ్ ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. 1994లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి నారా రామ్మూర్తి నాయుడు గెలుపొందారని అన్నారు. 2024 ఎన్నికల్లో 30 ఏళ్ల చరిత్రను తరగరాశామని వ్యాఖ్యానించారు. 43,852 వేల ఓట్లు రికార్డు మెజార్టీ అందించిన చంద్రగిరి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కూటమి సహకారం, కార్యకర్తల కృషి ఫలితమే నా గెలుపుకు ప్రధాన కారణమని స్పష్టం చేశారు. ఈ గెలుపును చంద్రబాబుకు కానుకగా అందిస్తున్నానని ప్రకటించారు. నా గెలుపులో భాగస్వామ్యమైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, నా వెన్నెంటూ ఉంటూ నన్ను ఆదరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. చంద్రబాబు ఆశీస్సులతో, నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని వెల్లడించారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావులేకుండా, కుల, మత,వర్గ తారతమ్యాలు లేకుండా అభివృద్ధే ఏకైక అజెండాగా పని చేస్తానని పేర్కొన్నారు.

# విశాఖలో పట్టు సాధించిన సత్యారెడ్డి

- లోక్ సభ స్థానంలో నైతిక విజయం నాదే అన్న కాంగ్రెస్ అభ్యర్థి



**విశాఖపట్నం, జూన్ 4 (నిఘా న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాల్లో విశాఖ లోక్సభ స్థానం ఎంతో ప్రాముఖ్యత కలిగినది. ఈ లోక్సభ స్థానం నుంచి ఎంతోమంది ప్రఖ్యాతి నాయకులైన డాక్టర్ పి వి జి రాజు, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, టి. సుబ్బిరామిరెడ్డి ఇంకా ఎంతోమంది ప్రఖ్యాతి నాయకులు ప్రాతినిధ్యం వహించారు. 2019 లోక్సభ ఎన్నికల్లో ఈ స్థానం నుంచి దగ్గుపాటి పురందరేశ్వరి బిజెపి పార్టీ తరపున పోటీ చేసి ఎంతో డబ్బుని ఖర్చుపెట్టి 30 వేల ఓట్లు సాధించారు. కానీ 2024 లోక్సభ ఎన్నికల్లో సత్య రెడ్డి గారు ఓట్లని ధనంతో కొనకుండా, ఓటర్లను మద్యంతో మభ్య పెట్టకుండా 30 వేల ఓట్లు సాధించారు. అతని ప్రత్యర్థులు ఎంత ధన ప్రవాహం చేసి మద్యాన్ని ఏరులై పొంగించినా తాను మాత్రం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపి పార్టీ ఉనికిని కాపాడారు . సత్య రెడ్డి తెలుగు సేన అనే పార్టీని నెలకొల్పి దాన్ని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి విశాఖ లోక్ సభ సీటు పొందారు, షర్మిలకు రాష్ట్రంలో మద్దతుగా నిలిచి విశాఖలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు ఈ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకువచ్చి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. అలాగే కమ్యూనిస్టు పార్టీలను కలుపుకుని విశాఖ క్యాడర్ ను ముందుకు తీసుకు వెళ్లారు. విశాఖ ఉక్కు పరిశ్రమ నేపథ్యంలో ఉక్కు సత్యాగ్రహం అనే చలనచిత్రాన్ని నిర్మించి విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను అడ్డుకునే ప్రయత్నం చేశారు ఈ చిత్రంలో ప్రముఖ విప్లవ కవి అయినా గద్దర్ తో పాటు సత్య రెడ్డి గారు కూడా హీరోగా, దర్శక నిర్మాతగా కూడా వ్యవహరించారు. సత్యా రెడ్డి విప్లవ కవి గద్దర్ తో కలిసి ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నారు. ప్రముఖంగా భూ నిర్వాసితుల్ని ఢిల్లీ జంతర్ మంతర్ వద్దకు తీసుకెళ్లి ధర్నా చేశారు. రాబోయే రోజుల్లో సత్య రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పునర్జీవింప చేసి ముందుకు తీసుకెళ్తారని పార్టీ శ్రేణులు బలంగా విశ్వసిస్తున్నాయి.



**మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డీకే అరుణ ఘన విజయం సాధించిన సందర్భంగా నారాయణపేట జిల్లాలో బిజెపి కార్యకర్తలు నాయకులు ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.**

*-నారాయణపేట, జూన్ 4 (నిఘా న్యూస్):*

## ఉప్పల్ లో శ్రీ గణపతి మహా యజ్ఞం



**ఉప్పల్, జూన్ 4 (నిఘా న్యూస్):** ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సందర్భంగా మంగళవారం ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ హ్యాట్రిక్ ప్రధానిగా చూడాలని ఆకాంక్షతో శ్రీ శ్రీ విజయ గణపతి రాఘవేంద్ర కాలనీలో విజయం ఆకాంక్షిస్తూ విజయం కోరుతూ ఈటల రాజేందర్ అత్యధికంగా భారీ సంఖ్యతో గెలవాలని ఆకాంక్షిస్తూ సీనియర్ నాయకులు కంచర్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ విజయ గణపతి ఆలయంలో శ్రీ గణపతి మహా యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కంచర్ల భరత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి భారతీయుని గుండెల్లో ధైర్యాన్ని నింపిన మహోన్నతుడని కొనియాడారు. మోదీ నాయకత్వంలో బీసీల తెలంగాణ రావాలని, భారతదేశాన్ని ప్రపంచంలోనే నెం.1 దేశంగా తీర్చిదిద్దగలిగే సత్తా ఉన్న నాయకుడు మోదీ అని అన్నారు.

## రఘురాంరెడ్డికి వామపక్ష నేతల అభినందనలు



**ఖమ్మం, జూన్ 4 (నిఘా న్యూస్):** ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డికి వామపక్ష నేతలు శుభాకాంక్షలు తెలిపారు. వామపక్షాల మద్దతుతో విజయం సాధించిన రఘురాంరెడ్డి గెలుపు పత్రం అందుకున్న వెంటనే వామపక్ష నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు వై. విక్రం, కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మిక్కిలినేని నరేంద్ర తదితరులు ఉన్నారు. ఖమ్మంజిల్లా అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

## కావ్యను కలిసిన కార్పొరేటర్ విజయశ్రీ



**వరంగల్, జూన్ 4 (నిఘా న్యూస్):** వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్ల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజార్టీ తో గెలుపొందారు. వారికి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ దంపతులు హనుమ కొండలోని కడియం కావ్య నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కార్పోరేటర్ విజయ దంపతులు శు భాకాంక్షలు తెలిపారు.

## వలిగొండలో పవన్ అభిమానుల సంబరాలు



**వలిగొండ, జూన్ 4 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపారాజుపల్లి గ్రామంలో జనసేన పార్టీ మండల నాయకులు మేడి కుమార్ ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయోత్సవ సంబరాల భాగంగా బాణసంచాలు కాలుస్తూ ఆనంద భాష్పాలతో విజయోత్సవ ర్యాలీ ఘనంగా తీశారు ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో పురాతన ఇంటిని కూల్చిన అధికారులు





**రాజేంద్రనగర్, జూన్ 4 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పురాతన ఇళ్లను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాన్ని గుర్తించి అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇంకా సర్కిల్‌లో ఉన్న పురాతన ఇళ్లపై ఆరాతీసి వాటిని కూల్చివేస్తామని స్పష్టం చేశారు. సర్కిల్ పరిధిలో పురాతనమైన ఇల్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, కోరారు. వాటిపై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు.

## మణికొండలో బిజెపి నేతల సంబరాలు

### మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి







**మణికొండ, జూన్ 4 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అత్యధిక సీట్లను కైవసం చేసుకున్న సందర్భంగా అలాగే తెలంగాణ రాష్ట్ర ఎంపి ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటులో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అఖండ మెజారిటీతో విజయం సాధించి చేవెళ్ళ గడ్డపై కమలం పువ్వు వికసింప చేయడంతో మణికొండ మున్సిపల్ మర్రిచెట్టు కూడలి వద్ద మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా పాల్గొని సంబరాలు చేసుకున్న బిజెపి ఎమ్మార్పీఎస్ నేతలు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ వైపే ప్రజలు ఉన్నారని అత్యధిక సీట్లను కైవసం చేసుకున్న తీరును చూస్తుంటే అర్థమవుతుందని ఆయన అన్నారు. చేవెళ్ల ఎంపీ సీటుతో పాటు రాష్ట్రంలో పలు ఎంపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకున్నందున సంతోషంగా ఉందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలను చూస్తుంటే ప్రజలంతా మోడీ పాలననే కోరుకుంటున్నారని స్పష్టంగా అర్థమైందన్నారు. ముచ్చటగా మూడోసారి మోడీని ప్రధాని చేసేందుకు ఓటర్ మహాశయులంతా ఏకతాటిపైకి వచ్చి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి టిడిపి ఎమ్మార్పీఎస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంభునిపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

## పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ఘన విజయం

**వరంగల్, జూన్ 4 (నిఘా న్యూస్):** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ఘన విజయం సాధించడంతో వరంగల్ నగరంలోని శంభునిపేట, రంగశాయిపేట సెంటర్లో మంగళవారం ఖిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కెడల జనార్ధన్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. రంగశాయిపేట సెంటర్ బొడ్రాయి దగ్గర గోలు గొడ్డు సారయ్య ఆధ్వర్యంలో కావ్య గెలుపు సందర్భంగా ఆనందోత్సవాలు జరిపారు. బాణాసంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి కార్యకర్త జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు అనంతరం కార్పొరేటర్ పూర్ణచందర్ మాట్లాడుతూ కడియం కావ్య గారిని భారీ మెజార్టీతో గెలిచిన కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపారు. కావ్యను గెలిపించిన ప్రతి ఓటర్లకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ బోలుగొడ్డు సారయ్య, మంతెన సునీత ఆకుల వెంకటేశ్వర్లు, దామరకొండ కరుణాకర్, కర్ర కుమార్, పోశాల మల్లికార్జున్, బత్తిని వీరభద్రయ్య గౌడ్ ఇటికాల అశోక్, వల్పదాసు కృష్ణ ఆవునూరి కుమార్, కంచ మల్లయ్య, జినుక రమేష్, జినుక కుమార్, గౌడ



సాంబయ్య, పూసల కిరణ్, బషీర్ బొలుగొడ్డు అనిల్, విలాసాగరం శ్రీను చిన్న, మునుకుంట్ల చంద్రమౌళి, ముత్తినేని రామ్మూర్తి, బండ్ల ప్రవీణ్, మునుకుంట్ల విజయ, హేమలత, అరుణ, లావణ్య, రేణుక, పద్మావతి, సంధ్య, కల్పన మహమ్మద్ నూరుద్దీన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి విజయంతో మధిరలో సంబరాలు




**మధిర, జూన్ 4 (నిఘా న్యూస్):** ఏపీలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం పట్ల తెలుగుదేశం పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మధిరలో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. బాణాసంచాలు కాల్చి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ,ఏపీలో సైకో పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ సంబరాల్లో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు బిక్కి ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు మల్లాది వాసు,తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ విజయోత్సవ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూపీలో బీజేపీకి షాకింగ్ ఫలితాలు..

- గతంలో 64 సీట్లు గెలుచుకున్న ఎన్డీయే కూటమి
- 35 స్థానాల్లో మాత్రమే జయకేతనం దిశగా అడుగులు

**న్యూఢిల్లీ,జూన్4(నిఘా న్యూస్):** ఢిల్లీలో అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ఉత్తరప్రదేశ్ గుండా వెళ్లాలని చమత్కరిస్తుంటారు. ఈ రాష్ట్రంలో అత్యధికంగా 80 సీట్లు ఉన్నాయి. 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ మెరుగైన ఫలితాలను రాబట్టింది. ప్రధాని మోదీ స్వయంగా యూపీలోని వారణాసి నుంచి రెండు సార్లు ఘనవిజయాన్ని నమోదు చేశారు. బీజేపీకి రాజకీయ కేంద్రంగా ఉత్తరప్రదేశ్ ఉంటుంది. రామాలయం వంటి సున్నితమైన అంశాన్ని ఆయుధంగా రాజకీయాలు చేసే ఈ పార్టీకి యూపీ ముఖ్యమైన రాష్ట్రం. ఈ ఎన్నికల్లోనూ బీజేపీ నాయకులు పలుమార్లు రామ మందిర ప్రస్తావన తెచ్చారు. కానీ, ఈ సారి ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన పట్టును కోల్పోతున్నట్టు కనిపిస్తున్నది.

ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఇండియా కూటమి అనుకున్నదానికంటే అద్భుతమైన ఫలితాలను రాబట్టుతున్నది. ఉత్తరప్రదేశ్‌లో తొలి రౌండ్‌లలో ఇండియా కూటమి.. ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ ఒంటరిగా బీజేపీని కట్టడి చేస్తున్నదని అర్థమవుతున్నది. యూపీలో 80 పార్లమెంటు స్థానాల్లో ఫలితాల సరళి ఇలా ఉన్నది. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ప్రకారం 80 సీట్లల్లో బీజేపీ 35 స్థానాల్లో, సమాజ్‌వాదీ 34 స్థానాల్లో, కాంగ్రెస్ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నది.

ఇండియా కూటమి 42 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. ఎన్డీయే కూటమి 38 సీట్లల్లో ముందంజలో ఉన్నది. అనూహ్యంగా ఇక్కడ బీఎస్పీ ఒక్క సీటులోనూ ఆధిక్యంలో లేదు. కాగా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని రౌండ్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై వెనుకబడ్డారు. రాహుల్ గాంధీ ఈ సారి అమేథీలో కాకుండా సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ నుంచి బరిలో నిలిచి లీడ్‌లో ఉన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని అమేథీలో ఓడించి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన స్మృతి ఇరానీ ప్రస్తుతం ఈ స్థానంలో వెనుకంజలో ఉన్నది. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ ముందంజలో ఉన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి 64 సీట్లు గెలుచుకుంది. ఇందులో 62 స్థానాలను బీజేపీ గెలిచింది.

## తాండూరులో బిజెపి సంబరాలు



### చేవెళ్ల ఎంపీగా ఘనవిజయం సాధించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**తాండూరు, జూన్ 4 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలవడంతో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలిలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు నిజమైన తీర్పు ఇచ్చారని, ప్రజలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించినందు కు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## పలమనేరులో తెలుగు తమ్ముళ్ల సంబరాలు



**పలమనేరు, జూన్ 4 (నిఘా న్యూస్):** పలమనేరు ఎన్ డిఏ ఉమ్మడి అభ్యర్థి గా మాజీ మంత్రి ఎన్ అమర్ నాథ్ రెడ్డి 20 వేల మెజారిటీ రావడంతో పలమనేరు పట్టణంలో టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చెన్నై, బెంగుళూరు జాతీయ రహదారి పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్ నాథ్ రెడ్డి తో పాటు ఎన్ డిఏ కూటమి కార్యకర్తలు భారీ ర్యాలీ తో టిడిపి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అభిమానంతో మీ అందరి సహకారంతో పలమనేరు నియోజ కవర్గం ఎన్డి ఏకూటమి అభ్యర్థిగా జనసేన. టిడిపి. బిజెపిలు కలిసి భారీ మెజారిటీ తో గెలిపించిన ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటానని ఆయన అన్నారు. మన పార్టీ కార్యకర్తలతో సంబరాలు చేసుకోవాలంటే 144.సెక్షన్ అమల్లో ఉంది కాబట్టి రెండు మూడు రోజుల్లో సంబరాలు చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈరోజు చిత్తూరు లో కౌంటింగ్ వల్లలేటుకావడంతో పలమనేరు పార్టీకార్యాలయం వద్ద నియోజకవర్గంలోని టిడిపి, జనసేన.బిజెపి కార్యకర్తలు ఇంత రాత్రి అయ్యిన కూడా మీ అభిమానానికి నేను మీకు ఎప్పటికి రుణపడి ఉంటానని ఆయన అన్నారు. ఈకార్యక్రమం రాష్ట టిడిపి మీ డియా కొనేర్టర్ శ్రీధర్ వర్మ. జిల్లా టిడిపి కోశాధికారి ఆర్వి.బాలాజి. దీపిక క్రిష్ణమూర్తి, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతిలో తెలుగుదేశం సంబరాలు



**తిరుపతి, జూన్ 4 (నిఘా న్యూస్):** శాసనసభ ఎన్నికల్లో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు అత్యధిక మెజారిటీతో గెలవడం స్థానిక ప్రజలందరూ ఆనందోత్సవ సంబరాలు టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరుపుకున్నారు. మంగళవారం జరిగిన ఎన్నికలలో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి అరణ్య శ్రీనివాసులు అత్యధిక మెజారిటీ సాధించడం స్థానిక ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తూ పలుచోటల్లో సంబరాలు జరుపుకున్నారు.



# చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు కెసిఆర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్,జూన్4(నిఘా న్యూస్):** ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించిన టీడీపీ-నసేన కూటమికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అభినందించారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారిక వైసీపీ పార్టీకి ప్రజలు భారీ షాకిచ్చారు. 175 స్థానాలకు 175 స్థానాల్లో గెలుస్తామన్న వైఎస్ జగన్ అంచనాలను తలకిందులు చేస్తూ టీడీపీ కూటమికి పట్టం కట్టారు. టీడీపీ కూటమి 164 సీట్లలో గెలుపొందగా.. వైసీపీ కేవలం 10 సీట్లలోనే ఆధిక్యంలో ఉంది. కాగా, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటమిని అంగీకరించిన వైఎస్ జగన్ సీఎం పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు పంపించారు.

# చంద్రబాబుకు అభినందనలు తెలిపిన సిఎం రేవంత్



**హైదరాబాద్,జూన్4(నిఘా న్యూస్):** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. ఏ పార్టీ గెలిచినా సాధారణ మెజారిటీ వస్తుందని అంతా భావించగా.. ఎగ్జిట్ పోల్స్ కు భిన్నంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీఏ కూటమికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు అభినందనలు తెలిపారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతున్నందున.. తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటూ, అభివృద్ధి పథం వైపు సాగుదాం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## నీట్ యూజీ తుది ఆన్సర్ 'కీ' విడుదల

**న్యూఢిల్లీ,జూన్4(నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5వ తేదీన నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫలితాల వెల్లడికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సమాయత్తమవుతోంది. ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ఫైనల్ ఆన్సర్‌కీ మంగళవారం విడుదలైంది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు నీట్ యూజీ తుది ఆన్సర్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ 14న నీట్ యూజీ ఫలితాలు విడుదలకానున్నాయి. కాగా ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరందరికీ మే 5న దేశవ్యాప్తంగా 571 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష జరిగింది. నీట్ యూజీలో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఏటా ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

## తెలంగాణ టెట్ ఆన్సర్ 'కీ' విడుదల

### జూన్ 12న ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూన్4(నిఘా న్యూస్):** తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024)కు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ 'కీ' విడుదలైంది. కాగా తెలంగాణ టెట్ పరీక్షలు మే 20న ప్రారంభంకాగా జూన్ 2 వరకు కొనసాగాయి. పరీక్షలు ముగిసిన ఆ మరుసటి రోజే ప్రిలిమినరీ ఆన్సర్ కీతోపాటు రెస్పాన్స్ షీట్స్‌ను కూడా విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. పేపర్ల వారీగా ఆన్సర్ కీలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రిలిమినరీ ఆన్సర్ కీపై అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఆన్సర్ కీ రూపొందించి, ఫైనల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను కూడా విడుదల చేయనున్నారు.కాగా ఈసారి జరిగిన టెట్ పరీక్షలో పేపర్-1కు 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. ఇక పేపర్-2కి 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 82.58 శాతం మంది హాజరయ్యారు. టెట్ ఫలితాలు జూన్ 12న విడుదల కానున్నాయి.టెట్ పరీక్షకు తెలుగు రాష్ట్రాల్లో యమ డిమాండ్ ఉంటుందనే సంగతి తెలిసిందే. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించవల్సి ఉంటుంది. అందువల్లనే బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు ప్రతీసారి టెట్ పరీక్షలో అధిక స్కోర్ సాధించేందుకు అధిక సంఖ్యలో పోటీపడుతుంటారు.

## ఆదిలాబాద్ ఎంపిగా గోడం నగేశ్ గెలుపు

### కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణపై 90652 ఓట్ల మెజారిటీ

**ఆదిలాబాద్,జూన్4(నిఘా న్యూస్):** ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గోడం నగేష్ విజయం సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణపై 90652 ఓట్ల మెజారిటీ సాధించారు. గోడం నగేష్ కు 5,68,168 ఓట్లు పోలయ్యాయి. ఆత్రం సుగుణకు 477516 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుకు 137300 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్‌లో మూడో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు సత్తా చాటాయి. ఆదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ కౌంటింగ్ ప్రారంభం నుంచి ముందంజలో దూసుకుపోయారు. ఈయనకు ఉదయం 11.30 గంటల సమయానికి 2,74,423 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ 45,297 ఓట్ల తేడాతో వెనుకంజలో ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు రెండు లక్షలకు పైగా ఓట్ల తేడాతో మూడో స్థానానికి పరిమితం అయ్యారు.

# ఉమ్మడి వరంగల్‌లో కాంగ్రెస్ సత్తా

### వరంగల్, మహబూబాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు
### భారీ మెజార్టీతో గెలచిన బలరామ్ నాయక్, కావ్య



**వరంగల్,జూన్4(నిఘా న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు హోరా హోరీగా జరిగినప్పటికీ ఫలితాలు మాత్రం వన్ సైడ్ అయ్యాయి. కౌంటింగ్ ప్రారంభం నుండి చివరి వరకు కాంగ్రెస్ అభ్యర్థులు రౌండ్ రౌండ్ కు మెజార్టీని కొనసాగించారు. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అనుకున్న ఎవ్వరు ఊహించని స్థాయిలో మెజార్టీ రావడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ హవా ముందు బిజేపి వాడిపోగా.. కారు కదలలేక పోయింది. వరంగల్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ తో ప్రారంభమైన మెజార్టీ ప్రతి రౌండ్ కు మెజార్టీ పెరుగుతూ చివరి రౌండ్ వరకు కొనసాగింది. వరంగల్ పార్లమెంటు లో బిజేపి రెండవ స్థానానికి నిలవగా, బీ అర్ ఎస్ మూడవ స్థానానికి పరిమితమైంది. మహబూబాబాద్ లో బీ అర్ ఎస్ రెండవ స్థానంలో ఉండగా బిజేపి మూడవ స్థానానికి వెళ్ళింది. గెలుపు పై ధీమాతో ఉన్న కడియం కావ్య కౌంటింగ్ సెంటర్ కు ఆలస్యంగా వచ్చింది. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో ప్రధానంగా కాంగ్రెస్, బీఅర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇక్కడ కాంగ్రెస్, బీఅర్ఎస్ మధ్య ద్విముఖ పోరు ఉంటుందని అనుకున్న కాంగ్రెస్ విజయం ఖాయమనుకున్నారు. కానీ ఈ రోజు ఫలితాల్లో పెద్ద సంఖ్యలో మెజార్టీ వస్తుందని ఎవరు ఊహించలేదు. ఎవరు గెలిచినా లక్ష లోపు మెజార్టీతో గెలుస్తారు అనుకున్నారు. కానీ అంచనాలకు మించి 3 లక్షల 49 వేల 165 మెజార్టీ తో సమీప బీ అర్ ఎస్ అభ్యర్థి మాలోతు కవిత పై కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పవచ్చు. మహబూబాబాద్ పార్లమెంట్లో పరిధిలో ఏడుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో బలంగా ఉండడం ఒక కారణమైతే. మరో కారణం బీ అర్ ఎస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకతకు తోడు బిజేపి అభ్యర్థి బలమైన అభ్యర్థికకపోవడంతో పాటు బిజేపి పార్టీ సైతం బలంగా లేదు. దీంతో నేడు వెలువడిన ఫలితాలతో ప్రజలు ఏక పక్షంగా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడంతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3 లక్షల మెజార్టీ సాధించారు. ఇక వరంగల్ పార్లమెంట్ పరిధిలో కూడా ఊహకందని మెజార్టీని సాధించింది కడియం కావ్య. వరంగల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బీఅర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ఢీ అంటే ఢీ అనే విధంగా పోటీపడ్డారు. ఇక్కడ త్రిముఖ పోటి నెలకొన్న. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో ఎవరూ గెలిచిన 50 వేల లోపు మెజార్టీ వస్తుందని అంచన వేశారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ, ఆ అభ్యర్థి సైతం తక్కువ మెజార్టీ తో విజయం సాధిస్తామని అనుకున్నారు. కొన్ని ఎగ్జిట్ పోల్ సంస్థలు వరంగల్ పార్లమెంటులో బీజేపీ గెలుస్తుందని చెప్పారు. కానీ అంచనాలు తారు మారై కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఊహించని విధంగా 2 లక్షల 19 వేల 691 మెజార్టీతో సమీప బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ పై విజయం సాధించింది. కడియం కావ్యకు బీజేపీ పార్టీ అభ్యర్థి పై ఉన్న వ్యతిరేకత, బీఅర్ఎస్ అధికారానికి దూరం కావడం కలిసివచ్చిన అంశాలుగా చెప్పవచ్చు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అండగా నిలిచిన వరంగల్ తీర్పు, పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో కూడా ఎంపీ వచ్చేసరికి ఓట్లు కాంగ్రెస్ కు మళ్ళాయి. ఏది ఏమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు స్థానాల్లో రికార్డ్ స్థాయీ మెజార్టీ రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పవచ్చు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2019 పార్లమెంటు ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్ 3 లక్షల 50 వేల 298 మెజార్టీ సాధించి రికార్డు సృష్టించగా 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2 లక్షల 19 వేల 691 మెజార్టీ సాధించింది.

2019 ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుండి టీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత లక్ష 46 వేల 600 మెజారిటీతో విజయం సాధించగా 2024లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ 3 లక్షల 49 వేల 165 మెజార్టీ సాధించి కవిత రికార్డులు బ్రేక్ చేశారు.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్..

### కేవలం 15 నిమిషాల్లో రూ.14 లక్షల కోట్లు ఆవిరి

**న్యూఢిల్లీ,జూన్4(నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కేంద్రంలో ఎవరు అధికారంలోకి వస్తారని ప్రజలు చూస్తున్నారు. అదే సమయంలో స్టాక్ మార్కెట్ కూడా పుంజుకుంది. ఎగ్జిట్ పోల్స్ వెలువడిన తర్వాత సెన్సెక్స్-నిఫ్టీ రాకెట్ వేగంతో పుంజుకుంది. చాలా మంది పెట్టుబడిదారులు లాభాల ముఖం చూసేందుకు డబ్బును కుమ్మరించారు. అయితే ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే స్టాక్ మార్కెట్‌లో అల్లకల్లోలం ఏర్పడింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజే స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. ఉదయం ఏడు గంటలకు మార్కెట్ ప్రారంభం కాగానే సెన్సెక్స్ పతనమైంది. 15 నిమిషాల్లోనే మార్కెట్ నుంచి 14 లక్షల కోట్ల రూపాయలు ఆవిరయ్యాయి. తాజా వార్తల ప్రకారం స్టాక్ మార్కెట్ లో 21 లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఎన్నికల తర్వాత స్టాక్ మార్కెట్ మందగించిన చోట ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత స్టాక్ మార్కెట్ పుంజుకుంటుంది. జూన్ 1న చివరి రౌండ్ పోలింగ్‌లో ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. ఇక ఎగ్జిట్ పోల్ ప్రివ్యూ చూసిన తర్వాత సెన్సెక్స్-నిఫ్టీ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. సెన్సెక్స్ సూచీ 76,000 దాటింది. నిఫ్టీ కూడా 23 వేల మార్క్‌ను దాటింది. అయితే ఈరోజు ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే అందుకు పూర్తి విరుద్ధమైన చిత్రం కనిపించింది. మంగళవారం ఉదయం స్టాక్ మార్కెట్ ప్రారంభం కాగానే సెన్సెక్స్ సూచీ 2100 పాయింట్లు పడిపోయింది. కొద్దిసేపటికే ఇండెక్స్ 2700 పాయింట్లు పడిపోయింది. మరోవైపు నిఫ్టీ ఇండెక్స్ కూడా 22,450 దిగువకు పడిపోయింది. ఉదయం 11 గంటలకు సెన్సెక్స్ 4100 పాయింట్లు పతనమైంది. నిఫ్టీ కూడా 22,100 పాయింట్లకు పడిపోయింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఆర్ఐఎల్, ఐసిఐసిఐ బ్యాంక్ దాదాపు 11 శాతం పడిపోయాయి. కాగా .. మహమ్మారి తర్వాత క్రమంగా వృద్ధి చెందిన భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీ పతనాన్ని చవిచూసింది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 5,000 పాయింట్లకు పైగా క్షీణించింది.ఒక అంచనా ప్రకారం, ఈరోజు మొత్తం ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.40 లక్షల కోట్లు నష్టపోయారు. సెన్సెక్స్ చాలా అరుదుగా 5000 పాయింట్ల పతనాన్ని చవిచూసింది. భారత స్టాక్ మార్కెట్ గతంలో అతిపెద్ద పతనాన్ని చవిచూసింది. అయితే ఈరోజు ప్రారంభమైన పతనం ఎంతకాలం కొనసాగుతుందో కచ్చితంగా చెప్పలేం. ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్లపాటు సుస్థిరమైన పాలన అందించగలదని భరోసా ఇచ్చిన తర్వాత మార్కెట్ రికవరీ కనిపిస్తోంది.

**ఈ గత స్టాక్ మార్కెట్ క్రాష్ అయిన సంఘటనలు:**

**1992:** హర్షద్ మెహతా కుంభకోణం: స్టాక్ మార్కెట్ బిగ్ బుల్ గా పేరుగాంచిన హర్షద్ మెహతా స్టాక్, ఆర్థిక అవకతవకలు 1992లో వెలుగులోకి వచ్చాయి. ఆ ఒక్క ఏడాదిలో సెన్సెక్స్ 50 శాత పాయింట్లకు పైగా పతనమైంది. ఆ కాలంలో ఇన్వెస్టర్లు రూ.4,000 కోట్లు నష్టపోయారు.

**2008:** %ఖూ% ఆర్థిక సంక్షోభం: యునైటెడ్ స్టేట్స్‌లో తలెత్తిన ఆర్థిక సంక్షోభం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భారతదేశం మినహాయింపు కాదు. జనవరి 21, సోమవారం ఒక్కరోజే సెన్సెక్స్ దాదాపు ఒకటిన్నర వేల పాయింట్లు పడిపోయింది. 20,000 పాయింట్లకు పైగా స్థాయిలో ఉన్న సెన్సెక్స్.. ఆ ఏడాది చివర్లో 10,000 పాయింట్ల దిగువకు పడిపోయింది.

**2015-2016:** డీమోనిటైజేషన్, గ్లోబల్ ఫినామినేన్: 2015, 2016లో భారతదేశ సెన్సెక్స్ 30 శాతంకి పైగా తగ్గుదల కనిపించింది. తొలుత కొన్ని అంతర్జాతీయ పరిణామాలు స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. చైనా తన కరెన్సీ యువాన్ విలువను తగ్గించింది. యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలగాలని బ్రిటన్ నిర్ణయించింది. ఈ రెండు పరిణామాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అంతేకాకుండా, చమురు ధరలు పడిపోవడం, గ్రీస్ రుణ సంక్షోభం కూడా గాయానికి తోడయ్యాయి. బ్యాంకుల నిరర్థక ఆస్తుల పెరుగుదల, ఇతర ఆర్థిక సంక్షోభాలు పరిస్థితిని మరింత దిగజార్చాయి. 2016లో ప్రభుత్వం తీసుకున్న డీమోనిటైజేషన్ చర్య భారత ఆర్థిక మార్కెట్‌ను మరెక్కడా లేని విధంగా కదిలించింది. నవంబర్ 2016 నెలలో సెన్సెక్స్, నిఫ్టీ నాలుగు రోజుల్లో 4% పెరిగాయి. 6 శాతం క్షీణించింది.

**2020:** కోవిడ్ సంక్షోభం: 2020లో కోవిడ్ మహమ్మారి ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేసింది. దాని పర్యవసానాలు మానవజాతి ఇంతకు ముందెన్నడూ చూడనివి. ఒక్క వారంలోనే సెన్సెక్స్ దాదాపు 14,000 పాయింట్లు పడిపోయింది. మార్చి 23, 2020న, సెన్సెక్స్ లోయర్ సర్క్యూట్‌కు చేరుకోవడంతో ట్రేడింగ్ 45 నిమిషాల పాటు నిలిచిపోయింది. ఇలా పదిరోజుల్లో రెండుసార్లు జరిగింది. దీనికి తోడు 2004 లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఓడిపోవడంతో మార్కెట్ కూడా కుదేలైంది. అప్పుడు కూడా స్టాక్ మార్కెట్ పతనమైంది. ఈ ప్రత్యేక తిరోగమన సమయంలో మార్కెట్ రికవరీ కాలం ఎదుర్కొంది. కొన్నిసార్లు కోలుకోవడానికి ఒకటి నుండి ఒకటిన్నర సంవత్సరాలు పట్టవచ్చు.

# బూతు మంత్రుల బూజు దులిపిన ప్రజలు

### ఓటుతో కొట్టడంతో అంతా పరాజయం
### తమ్మినేని, బొత్స, అంబటి సహా అంతా ఓటమి

**అమరావతి,జూన్4(నిఘా న్యూస్):** అధికారం శాశ్వతం అనుకుని ప్రత్యర్థి పార్టీల నేతలపై గౌరవం లేకుండా బూతుల వర్షం కురిపించిన వైసీపీ మంత్రులకు ఆయా నియోజకవర్గాల ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. వైసీపీకి చెందిన పలువురు మంత్రులు అధిష్టానం దగ్గర మెప్పు కోసం తీవ్రమైన భాషతో ప్రత్యర్థి పార్టీల నేతలను తూలనాడారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేష్‌లపై తీవ్ర పదజాలంతో దూషణలకు దిగారు. వ్యక్తిగత జీవితాలపై దాడి చేశారు. వారందరూ తాజా ఎన్నికల్లో ఓటమి పాలు కావడం గమనార్హం. టీడీపీ నేతలపై, పవన్ కల్యాణ్‌పై తీవ్ర పదజాలంతో విరుచుకుపడిన కొడాలి నాని, జోగి రమేష్, సీదిరి అప్పలరాజు, అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్ దారుణ ఓటములు ఎదుర్కొన్నారు. మచిలీపట్నం నుంచి బరిలోకి దిగిన పేర్ని నాని తనయుడు క్రిష్ణమూర్తి కూడా ఓటమిపాలయ్యారు. ఇక, నగరి నుంచి బరిలోకి దిగిన ఆర్కే రోజా, గాజువాక నుంచి బరిలోకి దిగిన గుడివాడ అమర్‌నాథ్ కూడా ఓటములు ఎదుర్కొన్నారు. వీరిద్దరూ కూడా అభ్యంతరకర భాషతో పవన్ కల్యాణ్, చంద్రబాబుపై విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వెలువడుతున్న ఎన్నికల ఫలితాలు టీడీపీ కూటమికి భారీ అధిక్యాన్ని అందించాయి. గత ఎన్నికల్లో 151 స్థానాలు సాధించిన వైసీపీ ఎన్నికల్లో కేవలం 10 సీట్లకే పరిమిత మయ్యేలా కనిపిస్తోంది. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు కనీసం ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా దక్కేలా కనిపించడం లేదు. టీడీపీ కూటమి 160 పైచిలుకు స్థానాలను సొంతం చేసుకునే దిశగా దూసుకెళ్తోంది. ఏపీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విస్పష్ట తీర్పుతో వైకాపాకు చుక్కలు కనిపించాయి. ఫలితాల్లో ఆ పార్టీ కనీస స్థాయిలో ప్రభావం చూపలేక సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. ఇంతటి ఘోర పరాభవానికి కారణాలు లెక్కలేనన్ని. అయితే వాటిలో ప్రధానంగా చెప్పుకోవాల్సింది ఆ పార్టీకి చెందిన మంత్రులు, ముఖ్యనేతలు వాడిన భాష. అది వైకాపా పట్ల ప్రజల్లో చులకన భావం కలిగేలా చేసింది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక రాజకీయాల్లో విపరీత పోకడలు మొదలయ్యాయి. రాజకీయ ప్రత్యర్థుల్ని ఆగర్భ శత్రువుల్లా చూడటం, రాయలేని రీతిలో తిట్టించడాన్ని వారి పనితీరుకు కొలమానంగా వైకాపా అగ్రనాయకత్వం భావించింది.

అధికారంలో ఉన్న పార్టీపై ఎన్నో విమర్శలు, ఆరోపణలు రావడం అత్యంత సహజం. చేతనైతే వాటికి హుందాగా సమాధానం చెప్పగలగాలి. కానీ బాధ్యత గల పదవుల్లో ఉన్న మంత్రులు సైతం ఆ పని చేయలేదు. అంబటి రాంబాబు, సీదిరి అప్పలరాజు, జోగి రమేశ్, ఆర్కే రోజాతో పాటు తొలి రెండున్నరేళ్లు మంత్రులుగా పనిచేసిన కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వాడిన భాష అత్యంత జుగుప్సాకరం. ప్రతిపక్ష నేతల విమర్శలకు హుందాగా సమాధానం చెప్పాల్సిన వాళ్లు.. ప్రతిపక్ష నేతలపై ఇష్టారీతిన బూతు పురాణంతో విరుచుకుపడ్డారు. ప్రజలు వినలేని, రాయలేని పదాలతో తిట్టిపోశారు. అసభ్య పదజాలం వాడితేనే తమ అధిష్ఠానం వద్ద మార్కులు పడతాయని భావించారు. పార్టీ అధినేత మనసెరిగిన కొందరు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు వారి స్థాయిని, హోదాను మర్చిపోయారు. శాసనసభలో ఉన్నామా, బహిరంగ సభలో మాట్లాడుతున్నామా... అన్నది కూడా చూసుకోకుండా ప్రతిపక్ష పార్టీల నాయకుల్ని దారుణమైన బూతులు తిట్టించడం పరిపాటిగా మారింది.

తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, నారా లోకేశ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా వైకాపా మంత్రులు వ్యవహరించారు. శాసనసభ ప్రతిష్ఠను మంటగలిపారు. నిండు సభలో చంద్రబాబుపై కొందరు వైకాపా ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రతిపక్ష నేతగా ఆయనకు ఉన్న హక్కును కూడా కాలరాశారు. వ్యక్తిగతంగా టా÷-గ్గ÷ట్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా నియంతృత్వ పోకడలతో నడుపుతున్న కౌరవ సభలో ఉండలేనంటూ చంద్రబాబు బయటకు వెళ్లారు. మళ్లీ సీఎంగానే అడుగుపెడతానంటూ శపథం చేశారు. మరోవైపు పవన్‌కల్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి సీఎం జగన్ సహా మంత్రులు పదేపదే వ్యాఖ్యలు చేశారు. మూడు పెళ్లిళ్లంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చంద్రబాబు కుటుంబంతో పాటు పవన్‌పై వైకాపా నేతలు వాడిన భాష ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఈ ఎన్నికల్లో దాని ప్రభావం ప్రజా తీర్పు రూపంలో స్పష్టంగా వెల్లడైంది. బూతుల్లో ఆరితేరిన వారంతా నేడు ఓటమి పాలయ్యారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేట ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. గుడివాడలో కొడాలి నాని, పెనమలూరులో జోగి రమేశ్, పలాసలో సీదిరి అప్పలరాజు, నగరిలో ఆర్కే రోజాకు ఓటమి తప్పలేదు.

# ఎన్నికల బరిలో సినీ తారల విక్టరీ

### ఆధిక్యంలో హేమ మాలిని, కంగనా రనౌత్, సురేష్ గోపి
### అనద్రప్రదేశ్ లో సత్తాచాటున్న పవన్, బాలయ్య

**న్యూఢిల్లీ,జూన్4(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, దేశవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుండి చాలా మంది ప్రముఖ సినీ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. బీజేపీకి చెందిన కంగనా రనౌత్, సురేష్ గోపి విజయానికి చేరువలో ఉన్నారు. ప్రస్తుతం వారు తమ ప్రత్యర్థుల కంటే 74,000 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మధుర బీజేపీ అభ్యర్థి హేమ మాలిని మధ్యాహ్నం 1 గంట నాటికి 1,89,000 ఓట్లకు పైగా ఆధిక్యంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో "పవర్ స్టార్" పవన్ కళ్యాణ్ 38,000 ఓట్లకు పైగా ఆధిక్యంలో ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బీజేపీ అభ్యర్థి కంగనా రనౌత్ పోటీ చేయగా , ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో నటుడు అరుణ్ గోవిల్ , కేరళలోని త్రిసూర్‌లో సురేష్ గోపి కాషాయ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్‌లో శతృఘ్న సిన్హాను టీఎంసీ బరిలోకి దింపింది . ఇతర ప్రముఖ సెలబ్రిటీ అభ్యర్థులు రాధికా శరత్‌కుమార్ (బిజెపి), విరుదునగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. లాకెట్ ఛటర్జీ (బిజెపి, హుగ్లీ), మనోజ్ తివారీ (బిజెపి, ఈశాన్య ఢిల్లీ), రవి కిషన్ (బిజెపి, గోరఖ్‌పూర్), పవన్ సింగ్ (స్వతంత్ర, కరకట్), పవన్ కళ్యాణ్ (జనసేన, పిఠాపురం), ముఖేష్ (CPIM, కొల్లాం), G కృష్ణ కుమార్ (బీజేపీ, కొల్లం) పోటీ చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలు 2024 ఈరోజు వెల్లడవుతుండగా, తెలుగు తారలు జనసేన పార్టీ (జేఎస్పీ) అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ పోటీ చేసిన పిఠాపురం, హిందూపూర్ నియోజకవర్గాల్లో అధిక్యంలో దూసుకుపోతున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అధికారంలోకి వస్తుందని శనివారం అనేక ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినప్పటికీ, ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ సగం సీట్లు సాధించి తన మార్కు చాటుకుంటోంది. జూన్ 1న చివరి దశతో ఏడు దశల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల 2024 ఓట్ల లెక్కింపు ఈరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నానికి ట్రెండ్‌లు కనిపించడం ప్రారంభిస్తే, మధ్యాహ్నానికి మాత్రమే స్పష్టమైన చిత్రం అందుబాటులో ఉంటుంది. తుది ఫలితం మంగళవారం అర్ధరాత్రి లేదా బుధవారం ఉదయం ఎన్నికల సంఘం ద్వారా ప్రకటించడం జరుగుతంది.

## కడప జిల్లాలో వైకాపాకు ఘోర పరాజయం

### కమలాపురంలో ఓటమి చెందిన మేనమామ
### పట్టున్న సీట్లన్నీ కూటమి నేతల పరం

**కడప,జూన్4(నిఘా న్యూస్):** కడప జిల్లాలో వైఎస్ జగన్‌కు ఘోర పరాభవం మిగిలింది. కడప అంటే వైయస్ ఫ్యామిలీ.. వైయస్ ఫ్యామిలీ అంటే కడప. అలాంటి జిల్లాలో తాజా ఎన్నికల ఫలితాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లెక్కలు ఒక్కసారిగా మారిపోయాయి. జిల్లాలోని పలు కీలక అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అధిక్యంలో దూసుకు పోయింది. కమలాపురం నుంచి బరిలో దిగిన సీఎం వైయస్ జగన్ సొంత మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి ఓటమి పాలయ్యారు. దీంతో సొంత మేనమామను సైతం సీఎం వైయస్ జగన్ గెలుపించుకో లేకపోయారనే చర్చ నడుస్తుంది. మరోవైపు కడప ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి మాధవీ రెడ్డి విజయం సాధించారు. అలాగే ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి, కమలపురం టీడీపీ అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, జమ్మలమడుగు బీజేపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఇక రైల్వే కోడూరులో 13 రౌండ్ల కౌంటింగ్ ముగిసినప్పటికి జనసేన అభ్యర్థి అధిక్యంలో కొనసాగుతున్నారు. ఇంకోవైపు బద్వేల్, పులివెందుల, రాజంపేట, రాయచోటిలో మాత్రం వైసీపీ అభ్యర్థులు ప్రస్తుతం అధిక్యంలో ఉన్నారు. అయితే మరికొన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సరికి ఫలితాలు తారుమారు అయ్యే అవకాశాలున్నాయనే ఓ చర్చ సైతం సాగుతుంది. ఏదీ ఏమైనా వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కి సొంత ఇలాకా కడప జిల్లాలోనే ఆయనకు ఘోర పరాభవం తప్పలేదనే ఓ ప్రచారం అయితే జిల్లాలో కొనసాగుతుంది.

## ఘోర పరాజయంపై ఆత్మవిమర్శ చేసుకుంటాం

### వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి వెల్లడి

**నెల్లూరు,జూన్4(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఊహించని రీతిలో వైసీపీ ఘోర పరాజయం పాలైంది..! వైనాట్ 175 అన్న వైసీపీ ఇప్పుడు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యింది..! బహుశా ఇంత దారుణంగా అధికార పార్టీ ఓడిపోతుందని వైసీపీ కలలో కూడా ఊహించి ఉండదేమో.! ఈ ఓటమిని ఆ పార్టీ కార్యకర్తలు, వీరాభిమానులు.. వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కనీసం ఈ ఓటమిపై పార్టీ నేతలు స్పందించలేని పరిస్థితి నెలకొందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకూ కేవలం నలుగురంటే నలుగురు అభ్యర్థులు మాత్రమే గెలవడం గమనార్హం. ఇవన్నీ ఒక ఎత్తయితే కడప జిల్లాలో మూడు సీట్లకే వైసీపీ పరిమితం కావడం.. అందులోనూ జగన్ ఒక్కరు కావడమేంటి..? అని సొంత పార్టీ నేతలే ముక్కున వేలేసుకుంటున్న పరిస్థితి. ఇక ఉభయ గోదావరి జిల్లాల్లో అయితే టీడీపీ క్లీన్ స్వీప్ చేసేసింది. అసలు వైసీపీ ఊసే లేకుండా పోయింది. వైసీపీ పరాజయంపై నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీచేసిన సీనియర్ నేత విజయసాయిరెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి బయటికి వచ్చాక మీడియాతో మాట్లాడారు. 'ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలు కూటమికి అనుకూలంగా తీర్పునివ్వడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజల తీర్పును శిరసావహించాల్సిందే విషయం అందరికీ తెలిసిందే.. అది రాజ్యాంగ బద్ధం కూడా. వైసీపీ ఎదుర్కొన్న ఈ ఓటమికి కారణాలేంటి..? అనే దానిపై సమీక్ష చేయాల్సి ఉంది. ఎక్కడ పొరపాటు జరిగింది..? ఆ పొరపాటును ఎలా సరిదిద్దుకోవాలి..? ప్రజలకు నచ్చని పని వైసీపీ ఏం చేసింది..? మేం చేసిన పనులు, సంక్షేమ పథకాలను ప్రజలు ఎందుకు ఆదరించలేదనే విషయాన్ని కూలంకుషంగా చర్చించి .. ప్రతి నియోజకవర్గం నాయకులందరితో సమీక్ష నిర్వహించి మా అధ్యక్షుల వారు తదుపరి కార్యాచరణ చేపడుతారు' అని విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు.

## టిటిడి చైర్మన్ పదవికి భూమన రాజీనామా

**తిరుమల,జూన్4(నిఘా న్యూస్):** తిరుమల, తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవికి భూమన కరుణాకర్ రెడ్డి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని టీటీడీ ఈవో ధర్మారెడ్డికి అందజేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అనుంగ అనుచరుడిగా పేరున్న భూమన చిత్తూరు నియోజకవర్గం నుంచి 2019లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. సంవత్సరం క్రితం వైఎస్ జగన్ అతడికి టీటీడీ చైర్మన్‌గా నియమించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భూమన పోటి చేయకుండా అతడి కుమారుడు అభినయ్ రెడ్డిని వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయించారు. అయితే అతడు ఓడిపోవడంతో పాటు రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడంతో తన పదవికి రాజీనామా చేశారు.

## బిజెపి అహంకారానికి...
# వాతలు పెట్టిన ఓటర్లు

- బిఆర్ఎస్ సహకారంతోనే బిజెపి ఎనిమిది సీట్లు గెలిచింది
- ఖమ్మం ఎంపీగా రఘురాంరెడ్డిది ఆల్ టైం రికార్డు
- ఉభయ జిల్లాల మంత్రులు ఎమ్మెల్యేలు కృషి మరువలేనిది
- కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియాతో మంత్రి పొంగులేటి



**ఖమ్మం, జూన్ 4(నిఘా న్యూస్):** ఖమ్మం లోక్ సభ ఎంపీగా రామ సహాయం రఘురాం రెడ్డి ని గతంలో ఎప్పుడూ కనీవిని ఎరుగని రీతిలో 4.67లక్షల ఆల్ టైం రికార్డు మెజారిటీని అందించిన ఉభయ జిల్లాల ప్రజలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద గల కిట్స్ కళాశాల లోని కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సమావేశంలో రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి మాట్లాడారు. 18వ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఖమ్మం రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని అన్నారు. ఖమ్మం లోని ఐదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజక వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ ఏర్పడిన దగ్గర నుంచి ఇంత మెజారిటీ ఎప్పుడూ రాలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది సీట్లు అందించారని, హైదరాబాద్ మొదటి నుంచి ఎంఐఎం సోదరులు గెలుస్తారనీ తెలిపారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల కంటే 1.67శాతం అధికంగా ఓట్లు నమోదయ్యయని అన్నారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్థులను పెట్టి ఓట్లు బీజేపీకి పడేలా చేసిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. అంతర్గతంగా చేసుకున్న ఒప్పందం తోనే 8సీట్లు గెలవ గలిగారని తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాస్వామ్యన్ని కాపాడుకోవాలి అంటే ఈ సారి ఇండియా కూటమి కి మద్దతు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో దేశ రాజకీయలు మలుపు తిరుగుతాయి అని అన్నారు. ఒంటరిగానే కేంద్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న బీజేపీ వారి అహంకారానికి ప్రజలు ఫుల్ స్టాప్ పెట్టారని అన్నారు. దేశంలో ఎన్డీఏ కూటమిలో ఉన్న వారు మరోసారి పునరాలోచించాలని కోరారు.

## ఆర్ఎంపీ, పిఎంపిల బతుకు భరోసా పోస్టర్ విడుదల

ఆర్ఎంపీ,పిఎంపి మండల అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు



**దేవరుప్పుల, జూన్4 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పిఎంపి మండల అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎంపీ,పిఎంపి లపై టిఎస్ఎంసి పేరుతో జరుగుతున్న దాడులకు నిరసనగా జిల్లా కేంద్రంలో ఈ నెల 6 వ తేదీన నెహ్రూ పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఆవరణలో రిలే నిరాహారదీక్షలు చేపట్టి 16 వ తేది వరకు నిరాహార దీక్షలు చేపడుతామని, జనగామ జిల్లా వ్యాప్తంగా సుమారు 800 వందల మంది ఆర్ఎంపీ, పిఎంపిలు ఈ ర్యాలీలో పాల్గొని రిలే నిరాహారదీక్షలో పాల్గొంటారని, మారుమూల ప్రాంతాల్లో ప్రథమ చికిత్స చేసి ప్రజల ప్రాణాలు కాపాడేది ఆర్ఎంపీ, పిఎంపిలని, ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న మాపై జరుగుతున్న దాడులను గ్రామాల్లో ఉన్న ప్రజలు గ్రహించి మాకు సానుభూతి తెలిపారని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రజలు మాకోసం మేము నిర్వహించే రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాకు మద్దతు తెలుపుతామని అన్నారని, ఆర్ఎంపీ, పిఎంపి ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీ, రిలే నిరాహారదీక్షలో జిల్లాలో ఉన్న ఆర్ఎంపీ, పిఎంపిలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పులుపునిచ్చారు. అనంతరం ఆర్ఎంపీ, పిఎంపి బతుకు భరోసా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పిఎంపి జిల్లా ప్రధాన కార్యదర్శి మంతన రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు గుండు సుధాకర్ కోశాధికారి తీగల సత్యనారాయణ, సభ్యులు కర్రె శ్రీశైలం, ప్రభాకర్, కొంగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి వైపే అంబర్ పేట ఓటర్ల మొగ్గు

### కిషన్ రెడ్డికి 41,655 ఓట్ల మెజార్టీ



**అంబర్‌పేట్, జూన్ 4(నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపులో అంబర్ పేట నియోజకవర్గంలోని ఓటర్లు బిజెపి అభ్యర్థి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి వైపే మొగ్గు చూపారు. ఈ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు ఎన్నికల బర్కత్ పురలోని రెడ్డి మహిళా కళాశాలలో చేపట్టారు. అంబర్ పేట నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి ఆధిక్యతను కనబరిచారు. ఈ ఓట్ల లెక్కింపు మొత్తం 17 రౌండ్లను కొనసాగింది. 14 రౌండ్లలో కిషన్ రెడ్డి ఆధిక్యం కనబర్చగా కేవలం 3 రౌండ్లలో మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ఆధిక్యతను కనబర్చింది. ఈ నియోజకవర్గం నుంచి కిషన్ రెడ్డి 41,655 ఓట్ల మెజార్టీని సాధించారు. ప్రతి రౌండ్ లోనూ ఆయనే ఆధిక్యాన్ని సాధిస్తూ సత్తా చాటారు. మొత్తం మీద అంబర్ పేట ఓటర్లు రెండోసారి కూడా కిషన్ రెడ్డిని ఆశీర్వదించారు. లోక్ సభ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్లకు సంబంధించి 1,44,584 ఓట్లు పోలయ్యాయి. ఇందులో బీజేపీకి 83,048 ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 41,393 ఓట్లు, బీఆర్ఎస్ కు 17,183 ఓట్లు వచ్చాయి. ఇతరులకు 2529 రాగా, నోటాకు 1022 పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి జి.కిషన్ రెడ్డి కి 41,655 మెజార్టీ లభించింది. అయితే 8, 9, 10 రౌండ్లలో మాత్రం కాంగ్రెస్ పార్టీ 1160, 439, 645 ఓట్ల లీడ్ సాధించింది. కేవలం మూడు రౌండ్లలో మాత్రమే కాంగ్రెస్ లీడ్ ఇచ్చింది. మిగతా 14 రౌండ్లలో బీజేపీ లీడ్ కొనసాగింది.

## ప్రజలను నెగ్గించడానికే తగ్గిన పవన్

### పవన్ గెలుపుపై మెగాస్టార్ చిరంజీవి ట్వీట్



**హైదరాబాద్, జూన్ 4 (నిఘా న్యూస్):** జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఏపీ అసెంబ్లీ ఎన్నికలలో భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. వైసీపీ అభ్యర్థి వంగా గీత మీద భారీ అధిక్యంతో గెలుపొందారు. దాదాపు డెబ్బై వేలకు పైగా మెజార్టీతో పిఠాపురంలో సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా జనసేన అధినేతకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సినీ ప్రముఖులు, నటీనటులు, అభిమానులు నెట్టింట పవన్ కు అభినందనలు తెలుపుతున్నారు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో పవన్ కళ్యాణ్ అభిమానులు విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోదరుడు పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. డియర్ కళ్యాణ్ బాబు ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన నిన్ను, తగ్గావని ఎవరు అనుకున్నా అది ప్రజలని నెగ్గించటానికే అని నిరూపించిన నిన్ను చూస్తుంటే ఒక అన్నగా గర్వంగా వుంది. నువ్వు గేమ్ చేంజర్ మాత్రమే కాదు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అని కొనియాడుతుంటే నా హృదయం ఉప్పొంగుతోంది. నీ కృషి, నీ త్యాగం ఈ అద్భుతమైన ప్రజా తీర్పు, రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల సంక్షేమం కోసం, అలాగే నీ కలల్ని, నువ్వేర్పరుచుకున్న లక్ష్యాల్ని నిజం చేసే దిశలో నిన్ను నడిపిస్తాయని ఆశీర్వదిస్తూ అభినందనలు తెలిపారు. నీవు ప్రారంభించే కొత్త అధ్యాయంలో శుభం కలగాలని విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు చిరు.



భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండగే.

- వలిగొండ, జూన్ 4(నిఘా న్యూస్)

## సాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నారాయణ



**వలిగొండ, జూన్ 4(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కూరేళ్ళ గ్రామంలో ఉప్పల సాలయ్య (95) మృతి చెందిన సందర్భంలో మంగళవారం సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాలయ్య కుమారులు ఉప్పల ముత్యాలు వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యాన్ని అందించారు. సాలయ్య తెలంగాణ భూ పోరాటంలో సాలయ్య సహకారం అందించే వారిని గుర్తు చేశారు. వారి కుమారుడు ఉప్పల ముత్యాలు జిల్లా కార్యవర్గ సభ్యులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా పనిచేయుచున్నారు. కుమారులు కుటుంబ సభ్యులు అంకిత భావంతో పార్టీలో కొనసాగుతున్నారు అని అన్నారు. ఈ సందర్భంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి, బోలగొని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెడచంద్రయ్య, ఏషాల అశోక్,కల్లెం కృష్ణ,పాసికంటి లక్ష్మీ నరసయ్య,సిపిఐ మండల కార్యదర్శిలు జల్ది రాములు, అన్నపు వెంకటేష్, అన్నేమైన వెంకటేష్ మారుపాక వెంకటేష్, బబ్బూరి శ్రీధర్,సలిగంజి వీరాస్వామి,ఎల్లంకి మహేష్, పుట్ట రమేష్ ,ఉప్పల శాంతి కుమార్, గుర్రం రాజమణి,సూరారం జానీ, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, మరిపెల్లి రాములు, భాష బోయిన సర్వేయ్య సోమనబోయిన నరసయ్య పాల్గొన్నారు.



కరీంనగర్ ఎంపీగా భారీ మెజార్టీతో బండి సంజయ్ విజయం సాధించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్ ను బండి సంజయ్ కు అందజేశారు.



పలమనేరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్.అమర్ నాథ్ రెడ్డి తరపున ఎల్ భాస్కర్ డిక్లరేషన్(ఫామ్, 22) 172 పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎన్, మనోజ్ రెడ్డికి అందజేశారు. ఆయన తో బాటు ఇతర టిడిపి ఏజెంట్లు పాల్గొన్నారు.

- పలమనేరు, జూన్ 4(నిఘా న్యూస్):

## మూడు లక్షలు మెజార్టీతో...
# హ్యాట్రిక్ సాధించిన రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, జూన్ 4 (నిఘా న్యూస్):** టిడిపి, జనసేనా, బీజేపీ మిత్ర పక్షాల కూటమి అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు మూడు లక్షలకు పైగా ఓట్లు మెజార్టీతో మూడవసారి శ్రీకాకుళం పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకొని హ్యాట్రిక్ సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైసిపి ఎం.పి.అభ్యర్థి పేరాడ తిలక్ పై రికార్డు స్థాయిలో విజయం సాధించారు. రామ్మోహన్ నాయుడుకు 7,21,192ఓట్లు పోలవ్వగా, పేరాడ తిలక్ కు 4,11,930 ఓట్లు పోలయ్యాయి. దీంతో రామ్మోహన్ నాయుడుకు 3,09,262 ఓట్లు మెజార్టీ వచ్చింది. పార్లమెంటులో జిల్లా, రాష్ట్ర సమస్యలపై అనర్గళంగా మాట్లాడి జిల్లా ప్రజల మనస్సుల్లో తనదైన ముద్ర వేసుకుని యువతకు ఆదర్శంగా నిలిచారు. పల్లె నుండి డిల్లీ వరకూ తన తండ్రి స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు చూపిన బాటలో పయనిస్తూ జనాకర్షణ నేతగా పేరు పొందారు. పార్లమెంటులో జిల్లా వాణి వినిపించకుండా చేయాలని వైసిపి పన్నిన కుట్రలను విచ్ఛిన్నం చేస్తూ జిల్లా ప్రజలు ఇచ్చిన తీర్పు దేశ చరిత్రలో ఒక మైలు రాయిలా నిలుస్తుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఎచ్చెర్ల శివాజీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుండి ప్రతీ రౌండ్‌లో తన ఆధిక్యతను చాటుకుంటూ విజేతగా నిలిచారు.



మూడు లక్షల 91 వేల 655 ఓట్ల మెజారిటీతో మల్కాజిగిరి ఎంపీగా విజయం సాధించిన ఈటల రాజేందర్ ఈ సందర్భంగా బిజెపి నేతలు ఆయనను అభినందించారు.



మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా గెలుపొందిన రఘునందన్ రావు కు విజయ పత్రాన్ని అందించిన జిల్లా కలెక్టర్.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com